
మధ్యపేజీలో...

## సీతా రామ ప్రాజెక్టును సందర్శించిన కలెక్టర్


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

శనివారం 29, జూన్ 2024 16 పేజీలు






2వ పేజీలో...

# న్యాయ పోరాటం సాగుతున్నది

- ఆయిల్‌ఫెడ్ విజయంపై అప్పీల్ రివిజన్‌కు అనుమతించిన హైకోర్ట్ చీఫ్‌జస్టిస్
- ద్విసభ్య ధర్మాసనం ముందుకు వివాదం
- ప్రతివాదులకు నోటీస్‌లు జారీచేసిన న్యాయస్థానం

అశ్వారావుపేట-ప్రభాతవార్త

ఏ ముహూర్తాన ఎర్రుపాలెం ఫ్రూట్‌కోడ్ జారీచేసి పెద్దఎత్తున ఎఫ్‌ఎఫ్‌బి తెచ్చారోగానీ., ఈ అంశంలో న్యాయపోరాటం జీడిపాకంలా సాగుతున్నది. తెలంగాణా ఆయిల్‌ఫెడ్ అశ్వారావుపేట జోన్‌ఆయిల్‌పాం గ్రోయర్స్ సొసైటీ దీనిపై గతంలో రాష్ట్ర హైకోర్టులో



16వ పేజీలో...

## బీజేపీ పాలనలో పెరుగుతున్న ఆర్థిక అంతరాలు

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో జాతీయ కార్యదర్శినారాయణ

## ఆశల జల్లులు

మధ్యపేజీలో...

రైతుల్లో ఆశలు నింపుతున్న వాన జల్లులు

## దోసపాటి.. కన్‌స్ట్రక్షన్‌లో ఘనాపాటి



దోసపాటి వెంకటేశ్వరరావు, ఎస్‌కేటీ చైర్మన్

- కస్టమర్ల మన్ననలు అందుకుంటున్న 'ఎస్‌కేటీ'
- అంచెలంచెలుగా ఎదుగుతున్న 'శివకామేశ్వరి కన్‌స్ట్రక్షన్స్'



దోసపాటి కార్తీక్, ఎస్‌కేటీ ఎండీ





మధ్యపేజీలో...







# నూతన ఆర్థిక విధానాల రూపశిల్పి పివి

## జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు దుర్గా ప్రసాద్

**ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**
తెలుగుజాతి గర్వించదగిన వ్యక్తి మాజీ ప్రధాని పివి.నరసింహారావు నూతన ఆర్థిక విధానాల రూపశిల్పి అని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అన్నారు. దేశం ఆర్థికంగా ప్రత్యేక పరిస్థితులను ఎదుర్కొంటున్న సందర్భంలో ప్రధానిగా ఉన్న ఆయన నూతన ఆర్థిక విధానాలను ఆవిష్కరించారని ఆయన గుర్తు చేశారు. మాజీ ప్రధాని పివి.నరసింహారావు జయంతి సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజతో కలిసి ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో



దుర్గాప్రసాద్ మాట్లాడుతూ బహుబాషా కోవిదుడు దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టపరిచేందుకు ఆయన చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు.అనంతరం నగర కార్పొరేషన్ మేయర్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల మాట్లాడుతూ తెలంగాణ ముద్దు బిడ్డగా ప్రధాన మంత్రి హోదాలో ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు, రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు బిహెచ్ రబ్బానీ, జిల్లా ఐఎన్‌టియుసి సెల్ అధ్యక్షులు కొత్త సీతారాములు, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, బొడ్డు బొందయ్య, కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్, ఆళ్ల అంజిరెడ్డి, రఘునాథపాలెం మండల అధ్యక్షులు భూక్య బాలాజీ నాయక్, జిల్లా ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న, గజ్జి సూర్యనారాయణ, జిల్లా నాయకులు శెట్టి రంగారావు, ఎండి.వై.పాషా, నగర కాంగ్రెస్ నాయకులు బీరెడ్డి రమేష్, గడ్డం వెంకటయ్య, కొలిపొంగు రమేష్, శ్రీదేవి, ప్రతిభారెడ్డి, సంపటం నరసింహారావు, వాసిమ్, తవిడబోయిన రవి, భూక్య సురేష్‌నాయక్, గాదర్‌బాబు, నూకారపు వెంకటేశ్వర్లు, మహ్మద్ కాసిబోయిన శ్రీను, జయ బాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

# న్యాయ పోరాటం సాగుతున్నది

(మొదటి పేజీ తరువాయి..)

రిట్ పిటిషన్ దాఖలు చేసి, సింగిల్ బెంచ్‌మీద ఓటమిని రుచి చూసిన విషయాన్ని ప్రభాతవార్త ప్రముఖంగా ఆనాడు వెల్లడించిన విషయం తెలిసిందే. క్లుప్తంగా ఒక్కసారి ఆ అంశాన్ని గుర్తుచేసుకుందాం. కేవలం రెండెకరాల చిల్లర విస్తీర్ణంలో ఆయిల్‌పాం సాగుచేసినట్లు చూపించి, 23 మాసాల్లో ఏకంగా 32వేల టన్నుల ఎఫ్ఎఫ్‌బి రవాణా నమోదు కావడం, ఇందుకు పెద్దమొత్తంలో ట్రాన్స్‌పోర్ట్ బిల్లులు చెల్లించడం జరిగింది. దీనిపైరకరకాలవివాదాలు..,ఫిర్యాదులు..,ఆడిటింగ్‌లు..,సమాచారహక్కుచట్టాలకింద దరఖాస్తులు.,వాటి తిరస్కరణలు.,ఇలా తర్జనభర్జనల అనంతరం, చివరికి రైతు సంఘం న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. రిట్‌పిటిషన్ నెంబర్:1060/2024 ద్వారా సిఐడి విచారణను కోరడం జరిగింది. అటు ఆయిల్‌ఫెడ్ కూడా దీనిపై ఘాటుగా తన వాదనలు వినిపించింది. చివరికి 20.03.2023 న సింగిల్ బెంచ్ మీద తెలంగాణా ఆయిల్‌ఫెడ్ ఘన విజయం సాధించింది. సొసైటీ వాదనలను న్యాయస్థానం తోసిపుచ్చింది. దీన్ని సవాల్ చేస్తూ ఆయిల్‌పాం గ్రోయర్స్ సొసైటీ వారు.,గౌరవ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి వద్ద 29.04.2024 న అప్పీల్ వేశారు. ఇందులో మొత్తం 9మంది ప్రతివాదులు కాగా.,ఎనిమిది ప్రభుత్వ శాఖలే ఉన్నాయి. రిట్‌అప్పీల్‌నెంబర్: 777/2024 పై ఇద్దరు సభ్యుల ధర్మాసనం విచారణకు స్వీకరించి 28.06.2024న "నోటీస్ బిఫోర్ అడ్మిషన్" ఆర్డరిచ్చింది. న్యాయ పోరాటం మళ్లీ మొదలయింది. చివరికి ఏం జరుగుతుందో కాలమే చెప్పాలి.

## మాజీ ప్రధాని పీ.వీకు బ్రాహ్మణుల ఘననివాళి

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
పురోహిత మహాపుణ్యతిథి, భారత మాజీ ప్రధాని దివంగత పీ.వీ.నరసింహారావు జన్మదిన వేడుకలను భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పీ.వీ నరసింహారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు.

## విద్యార్థికి సన్మానం

**చర్ల, ప్రభాతవార్త :**
చర్లలోని గురుదేవ్ విద్యాలయంలో 5వ తరగతి విద్యనభ్యసిస్తున్న మీసాల సన్విత్ కుమార్ అనే బాలుడు భగవద్గీతలోని 18 అధ్యా యాలకు గాను 12 అధ్యాయాలను అనర్గళంగా వివరిస్తూ పలువురి ప్రశంసలను అందుకుం టున్నాడు. అదేవిధంగా పియానో, డాన్సులలో సైతం అద్భుత ప్రతిభ కనపరిస్తున్నాడు. ఈ సందర్భంగా ఎస్కేఎస్ చారిటీ చైర్మన్ ఎస్కే షాజహాన్, ముంతాజ్ దంపతులు విద్యార్థిని అభినందించి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం పాఠశాల ప్రధానా చార్యులు హెచ్.జీ.వీ.ప్రసాద్ మాట్లాడుతూ .. నేటి విద్యార్థులకు స్ఫూర్తి దాయకంగా అభివర్ణిస్తూ భవిష్యత్తులో మరింత ప్రతిభకను కనపరుస్తూ విజయ పరంపర కొనసాగించాలని, వారి తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా విజయం సాధించాలని ఆశీర్వదించారు. పాఠశాల కో.ఆర్డినేటర్స్ ఎం.వీ.సుబ్రహ్మణం, జీ.శ్రీనివాస్, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రంధాలయానికి ఇన్వెటర్ వితరణ

**చర్ల, ప్రభాతవార్త :**
చర్ల గ్రంధాలయంలోని పాఠకులు విద్యార్థుల సౌకర్యార్థం స్థానిక సీఐ రాజువర్మ ఎస్సై నర్సి రెడ్డిలు ఇన్వెటర్‌ను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రంధాలయ నిర్వహకుడు (లైబ్రేరియన్) సీ.హెచ్.వంశీ కృష్ణ మాట్లాడుతూ .. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగడం తో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ విషయాన్ని సీఐ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి ఇన్వెటర్‌ను అందజేశారని అన్నారు. శుక్రవారం గ్రంధాలయంలో వాటిని అందజేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. సీఐ రాజువర్మ మాట్లాడుతూ .. గ్రంధాలయంలో ఇన్వెటర్ లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తన దృష్టికి రావడంతో వెంటనే అందజేసామన్నారు. ఈ సందర్భంగా పాఠకులు, విద్యార్థులు సీ.ఐ, ఎస్సైలకు కృతజ్ఞతలు తెలిపారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం,



మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## గిరిజన గ్రామాల్లో వైద్య శిభిరాలు

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**
బూర్గంపహాడ్ మండల పరిదిలోని మారుమూల గిరిజన గ్రామాల్లో శుక్రవారం వైద్య శిభిరాలు నిర్వహించారు. మొరంపల్లి బంజర పీహెచ్‌సీ వైద్యురాలు డా.లక్ష్మిసాహితి ఆధ్వర్యంలో చింతలకుంట లక్ష్మిగుంపు గిరిజన గ్రామాల్లో వైద్యశిభిరాలు ఏర్పాటు చేశారు. మొత్తం 96 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. జ్వరంతో బాధపడుతున్న ఐదుగురు రక్తపరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. నలుగురు పిల్లలకు పిల్లలతో ఇబ్బంది పడుతున్న వారిని పరీక్షించి చికిత్స అందించారు. అనంతరం గ్రామాల్లోని సరిసరాలను పరిశీలించి గ్రామస్తులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కాచి చల్లార్చిన నీటిని గ్రాగాలని, పరిసరాల్లో నీటిని



నిల్వ లేకుండా చూడాలని వివరించారు. గ్రామంలో ఉన్న గర్భిణీ స్త్రీలు, బాలింతలను పరీక్షించారు. వారికి తగు జాగ్రత్తలను సూచించారు. బీసీ, షుగర్ బాధితులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈవో రవి, హెచ్‌వీఎస్ భవాని, ఎంఎల్‌హెచ్‌పీ జీవన, హెచ్.ఏ.వెంకట్రావు, ఏఎన్‌ఎం సుందరవేణి, ఆశ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో చోరీ

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**
బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో చోరీ జరిగిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి ... తహసిల్దార్ కార్యాలయంలో ఉన్న 8 ఇన్వర్టర్ బ్యాటరీలు చోరీకు ప్రయత్నించడంతో స్థానికులు పట్టుకునేందుకు ప్రయత్నించగా దొంగలించిన బ్యాటరీలు పత్రాలను వదిలేసి పారిపోయారని తెలిపారు. కాగా ఈ సంఘటనపై తహసిల్దార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మావోయిస్టులకు వ్యతిరేకంగా పల్లెల్లో కరపత్రాలు

**కరకగూడెం,ప్రభాతవార్త:**



మావోయిస్టులకు వ్యతిరేకంగా కరకగూడెం మండలంలోని పలు గ్రామాల రోడ్ల వెంట శుక్రవారం కరపత్రాలు దర్శనమిచ్చాయి. కరకగూడెం నుండి రంగాపురం వెళ్లే ప్రధాన రహదారి మోతె గ్రామం సమీపంలోని ఎర్ర చెరువు వద్ద గురువారం రాత్రి మావోయిస్టుల అరాచకాలకు అమాయక ఆదివాసీలు బలి అవుతున్నారని వారికి వ్యతిరేకంగా కరపత్రాలు వెలిశాయి.బీజాపుర్ జిల్లాలో ఈ నెల 19 తేదీన ఉదయం నడపల్లి గ్రామానికి చెందిన జోగీ అనే మహిళ అటవీ ఉత్పత్తులు సేకరించడానికి వెళ్లగా మావోయిస్టులు అమర్చిన ఐఈడి పై కాలుపెట్టడంతో పేలుడు సంభవించి తీవ్రగాయాలయ్యాయి.తమ ఉనికిని చాటుకునేందుకు సాధారణ ప్రజలను సైతం టార్గెట్ చేస్తూ కాలిబాటల వెంట మందు పాత్రలు అమర్చి ఆదివాసీల ప్రాణాలు బలికొంటున్నారు.మవోయిస్టులపై ఏదైన జరిగినప్పుడు స్పందిచే పౌరహక్కుల సంఘం నాయకులు సామాన్య ప్రజలకు అన్యాయం జరిగితే స్పందించటం లేదని పేర్కొన్నారు.ఆదివాసీల అండదండలతో బ్రతుకుతూ ఆదివాసీలను బలితీసుకుంటున్నారని కరపత్రాల్లో పేర్కొన్నారు.

## పాపికొండల విహార యాత్రకు తాత్కాలిక బ్రేక్ !

### -మళ్ళీ నేటి నుంచి విహార యాత్ర ప్రారంభం

**భద్రాచలం, ప్రభాతవార్త :**
వాతావరణ కేంద్రం తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో పాపికొండల విహారయాత్రకు బ్రేక్ పడిన విషయం విధితమే. బుధ,గురు, శుక్రవారాలలో బ్రేక్ పడిన ఈ విహార యాత్ర తిరిగి శనివారం నుంచి ప్రారంభమవుతుందని తెలిసింది. ఈ మేరకు బోట్ యజమానులు నిర్ణయించినట్లు సమాచారం. ఆంధ్రలోని అల్లూరి సీతారామరాజు జిల్ల వీ.ఆర్.పురం మండలం నుంచి పాపికొండల విహార యాత్ర నిర్వహిస్తున్న సంగతి విధితమే. గత ఆరు నెలల క్రితం ఇక్కడే బోట్ షికారు ప్రారంభం కాగా, వర్షాకాలం నేపథ్యంలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు పడతాయని వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో మూడు రోజుల పాటు బోట్ షికారు నిలిచిపోయింది. దీంతో యాత్రికులు ఇబ్బందులు పాలయ్యారు. మళ్ళీ శనివారం నుంచి బోట్ షికారు ప్రారంభం కానున్న నేపథ్యంలో యాత్రికుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

# నంబర్‌ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపితే క్రిమినల్ కేసులే

## - ట్రాఫిక్ ఎస్సై నరేష్

*కొత్తగూడెం క్రైం, ప్రభాతవార్త:*

నంబర్ ప్లేట్లు లేకుండా, మెటల్ ప్లేట్లే వంచినా, అడ్డుగా స్టిక్కర్లు వేసి వాహనదారులు తమ వాహనాలు నడిపితే సీజ్ చేసి క్రిమినల్ కేసులు కేసులు నమోదు చేస్తామని కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సై కే.నరేష్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు, డీఎస్పీ అబ్దుల్ రెహమాన్‌ల ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్ ఎస్సై నరేష్ తమ సిబ్బందితో వాహనాలు తనిఖీ చేశారు. నంబర్ ప్లేట్లు లేని పలు వాహనాలను సీజ్ చేసి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తమ వాహనాలకు



ముందు, వెనక తప్పనిసరిగా నంబర్ ప్లేట్లు అమర్చుకోవవాలన్నారు. నంబర్‌ప్లేట్లు లేకుండా వాహనాలు నడపటం, స్టిక్కర్లు వేయడం, వంచడం, త్రిపుల్ రైడింగ్, సౌండ్ పొలూనయషన్ లాంటివి చేయడం చట్టరీత్యా నేరమన్నారు. అలాంటి వాహనాలను గుర్తించి సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరుగుతుందని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, లేకపోతే



జరిమానాలు తప్పవన్నారు. కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతినిత్యం వాహనాల తనిఖీతో పాటు బ్రీత్ ఎనలైజర్ ద్వారా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష పడుతుందన్నారు. ఈ తనిఖీల్లో ఎస్సై నరేష్‌తో పాటుగా సిబ్బంది పాల్గొన్నారు.

# వాహనాల వేలం ద్వారా రూ.15 లక్షలు

## - 323 వాహనాలకు వేలంపాట

*కొత్తగూడెం క్రైం, - ప్రభాతవార్త:*

జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో వివిధ కేసుల్లో సీజ్ చేయబడిన, అన్ క్లెయిమ్డ్ వాహనాలకు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్‌నసలో వేలంపాట నిర్వహించారు. మొత్తం 323 వాహనాలకు అన్ని జిల్లాల నుంచి వేలంపాటలో పాలొనగనడానికి అధిక సంఖ్యలో సభ్యులు హాజరయ్యారు. ఇందులో 306 బైక్‌లు, 17 కార్లు, ఆటోలకు ఈ వేలంపాట నిర్వహించినట్లు ఎంటీవో సుధాకర్ తెలిపారు. ఈ వేలంపాట ద్వారా సేకరించిన



రూ.15,04,000 నగదును ప్రభుత్వ ఖాతాలో జమ చేయడం జరిగిందని వెల్లడించారు. వేలంపాట నియమిత కమిటీ ఆధ్వర్యంలో జరిగిందని తెలియజేశారు. కమిటీ చైర్మన్‌గా జిల్లా



ఎస్పీ రోహిత్‌రాజు, ఈ వేలంపాటకు నోడల్ అధికారిగా డీఎస్పీ మల్లయ్య స్వామిని, సభ్యులుగా డీఎస్పీ రెహమాన్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, ఎంటీవో సుధాకర్, అడ్మిన్ ఆర్ఐ లాల్‌బాబులను నియమించారు.

## జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ



*అన్నపురెడ్డిపల్లి, జూన్ 28, ప్రభాతవార్త*

మండల పరిధిలోని ఎర్రగుంట ప్రభుత్వ వైద్యశాలను జిల్లా వైద్యాధికారి భాస్కర్ నాయక్‌శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలోని పలు రిజిస్టర్లను తనిఖీ చేసి పరిసరాలను పరిశీలించారు. ఫ్రైడే, డ్రై డే కార్యక్రమాల నిర్వహణ, మండలంలో సీజనల్ వ్యాధుల పరిస్థితులను వైద్యాధికారి ప్రియాంకను ఆడిగితెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

## "సికెల్ సెల్ అనీమియా" పై అవగాహన



*అన్నపురెడ్డిపల్లి, జూన్ 28, ప్రభాతవార్త*

"సికెల్ సెల్ అనీమియా" ( వారసత్వంగా సంక్రమించే రక్తకణాల రుగ్మత ) పై అన్నపురెడ్డిపల్లి,తొట్టిపంపు గ్రామాలలో గ్రామ సభల ద్వారా ఎంపిడిఓ మహాలక్ష్మి ప్రజలకు అవగాహనా కార్యక్రమాలునిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ "సికెల్ సెల్ అనీమియా" నిర్మూలనా దినోత్సవాలలోబాగంగా జూన్ 19 నుండి జూలై 03 వరకు మండలంలో అవగాహనా కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహిస్తున్నామని, ఈ వ్యాధి కారణంగా రక్తకణాలు తమ స్వభావాన్ని కోల్పోతాయని, దీనివల్ల త్వరగా అలసి పోవటం, రక్తం గడ్డకట్టటం, చేతులు, కాళ్ళ వేళ్ల వాపులతో పాటు విపరీతమైన నొప్పులు రావటం, రక్త హీనత, తరచూ వ్యాధుల బారీన పడటం లాంటి లక్షణాలు ఉంటాయన్నారు. ఈ వ్యాధిపై అవగాహన కలిగి ఉండి నిర్మూలించటంలో సహకరించాలనికోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ షబ్నా, సెక్రటరీ ఖాదర్, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వర్టికల్ స్టెరిలైజర్‌తో నష్టం లేదు



*దమ్మపేట, జూన్ 28 ప్రభాతవార్త:*

మండలంలోని అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ విస్తరణలో వినియోగించిన వర్టికల్ స్టెరిలైజర్‌తో నష్టం లేదని ఆయిల్‌ఫెడ్ జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని అప్పారావుపేట పామాయిల్ కర్మాగారంలో శుక్రవారం పిఎండి మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి, అప్పారావుపేట, అశ్వారావుపేట కర్మాగారాల మేనేజర్‌లు కల్యాణ్, నాగబాబులు వర్టికల్ స్టెరిలైజర్ అమర్చిన కాంట్రాక్టర్ కంపెనీ ప్రియూనిక్ ప్రతినిధి సత్యనారాయణలతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. హారిజంటల్ స్టెరిలైజర్‌లో పామాయిల్ పండ్ల గెలలు ఉడికించడానికి 150 డిగ్రీల ఆవిరి రూపంలో వేడిని అందించిన తీరులోనే వర్టికల్ స్టెరిలైజర్‌లో సైతం వేడిని ఆవిరి రూపంలో అందిస్తామన్నారు. దీని వలన ఎటువంటి నష్టం లేదని వివరణ ఇచ్చారు. వర్టికల్ స్టెరిలైజర్‌ను ఆంధ్రాలోని గోద్రేజ్, నవభారత్ కంపెనీలు వినియోగిస్తున్నాయన్నారు. వర్టికల్ స్టెరిలైజర్ వినియోగించడం వలన స్థలం ఆదా, హారిజంటల్ స్టెరిలైజర్‌ల నిర్వహణ ఖర్చులను కూడా ఆదా చేసుకోవచ్చని వివరించారు. దీనిపై అపోహలు తొలగించుకోవాలని సుధాకర్‌రెడ్డి సూచించారు.

# నేరాలు-దారుణాలు

## గాదేపాడులో ఆర్ఎంపీ డాక్టర్ పై కేసు

*కారేపలి, జూన్ 28, ప్రభాతవార్త :*

సింగరేణి మండలం గాదెపాడు గ్రామానికి చెందిన ఆర్ఎంపి అన్వర్ పై శుక్రవారం పోలీస్ కేసు నమోదు అయింది కారేపల్లి ఎస్సై ఎన్ రాజారామ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి గాదెపాడు గ్రామానికి చెందిన సైఫ్ జాన్ గత కొంతకాలం క్రితం జ్వరం వచ్చిందని ఆర్ఎంపీ అన్వర్ దగ్గరకు ప్రథమ చికిత్స కొరకు వెళ్లాడు ఆర్ఎంపీ తన యోగ్యతకు మించి ఫిర్యాదుదారునికి అధికమౌతాధిలో ఆంటీబటిక్స్ ఇవ్వడం వల్ల బాడీలో రియాక్షన్ ఇచ్చి బీపీ డౌన్ కావడంతోపాటు మూర్చ పోయి అనారోగ్యం పాలయ్యాడు దీంతో సదరు ఆర్ఎంపి ఆర్ ఎమ్ పి తన సొంత వాహనంలో ఖమ్మంలోని హాస్పిటల్లో చికిత్స చేయించి వైద్య ఖర్చులు మొత్తం నేనే చూసుకుంటా అని హామీ ఇచ్చాడు, ఆ తర్వాత తనను పట్టించుకోకపోవడం వల్ల స్థానిక కారేపల్లి పోలీస్ స్టేషన్లో ఆర్ఎంపీ పై చర్య తీసుకోవాలని ఫిర్యాదు చేయగా కారేపల్లి ఎస్సై రాజారాం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆత్మహత్యకు యత్నించిన వృద్ధురాలిని కాపాడిన బ్లూకోల్ట్స్ పోలీసులు



*కొత్తగూడెం క్రైం, జూన్ 28 - ప్రభాతవార్త:*

భద్రాచలంలోని గోదావరి నది స్నాన ఘట్టాల వద్ద గోదావరి నదిలో దిగి ఆత్మహత్యకు యత్నించిన వృద్ధురాలిని భద్రాచలం బ్లూకోల్ట్స్ సిబ్బంది కాపాడారు. కొత్తగూడెంలోని రామవరం కాలనీకి చెందిన భారతి అనే వృద్ధురాలు కడుపునొప్పితో బాధపడుతూ తన పిల్లలను ఇబ్బంది పెట్టలేక ఆత్మహత్యకు పాల్పడటానికి ప్రయత్నించింది. ఆత్మహత్యకు యత్నించిన వృద్ధురాలిని కాపాడి చికిత్స నిమిత్తం భద్రాచలం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లిన బ్లూకోల్ట్స్ పోలీసు కానిస్టేబుల్ అధికారులు సురేంద్ర, జంపయ్యలను జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ప్రత్యేకంగా అభినందించారు.

## బైక్ చోరుడిని పట్టుకున్న వన్‌టౌన్ పోలీసులు



*కొత్తగూడెం క్రైం, జూన్ 28 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం వన్‌టౌన్‌ర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోస్టాఫీస్ సెంటర్ వద్ద ఎస్సై విజయ తన సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా పోలీసు వారిని చూసి బైక్‌పై వెళ్తున్న వ్యక్తి పారిపోవడానికి ప్రయత్నించాడు. అతనిని పట్టుకొని విచారించగా గుంటూరు జిల్లా మంగళగిరి రత్నాలచెరువుకు చెందిన సల్లా చంద్రశేఖర్ చుంచుపల్లి మండలం హౌసింగ్‌బోర్డు కాలనీలో నివాసం ఉంటున్నాడని చెప్పాడు. కొత్తగూడెం బస్టాండ్ ఏరియాలో బైక్‌లను చోరీ చేసినట్లుగా అంగీకరించినట్లు సీఐ కరుణాకర్ వెల్లడించారు. నింధితుడిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించారు. ఈ విషయంలో ప్రతిభగా ఆలోచించిన హెడ్ కానిస్టేబుల్ గని, కానిస్టేబుల్ సురేష్, వీరన్న, నరేష్, ప్రసాద్‌లను సీఐ అభినందించారు.




# నాణ్యతతో కూడిన వంట సామాగ్రిని సరఫరా చేయాలి

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*

2024 –2025 సంవత్సరమునకు గాను భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లకు నాణ్యతతో కూడిన వంట సరుకులు, సీజనల్ బట్టి పండ్లు సరఫరా చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్, సంబంధిత ఏజెన్సీ దారులకు ఆదేశించారు. శుక్రవారం ఐటిడిఏ మందిరంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్‌రాజ్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి మణెమ్మ, ఆర్సీవో గురుకులం వెంకటేశ్వరరాజు, డీఎం జీసీసీ దావూద్, జిల్లా పర్చేజ్ కమిటీ సభ్యులు, ఏజెన్సీల యజమానుల సమక్షంలో టెండర్ బాక్స్ ఓపెన్ చేసి ఏజెన్సీల ద్వారా సరఫరా అయ్యే వంట సరుకుల కొరకు నిర్వహించిన టెండర్ ప్రక్రియలో ఆయన పాల్గొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 19 గురుకుల పాఠశాలలో, 08 ఈఎంఆర్ఎస్ పాఠశాలల్లో



చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికరమైన ఆహారం అందించడానికి, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పేరుగాంచిన ఏజెన్సీల ద్వారా ఈ టెండర్ ప్రక్రియ ద్వారా కమిటీ సభ్యుల సమక్షంలో ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. 114 మంది ఏజెన్సీ దారులు టెండర్లు దాఖలు చేయగా, అందరికంటే తక్కువగా కోడ్ చేసిన వారికి ఈ వస్తువుల సరఫరా బాధ్యతను అప్పగించామని, నాణ్యత కూడిన సరుకులను మాత్రమే సరఫరా చేయాలని, ఏ మాత్రం కల్తీ సరుకులు, గనుక సరఫరా చేసినట్లు ఫిర్యాదులు వస్తే సంబంధిత ఏజెన్సీలపై చర్యలు తీసుకుంటామని అన్నారు. జీసీసీ అధికారులు, మేనేజర్‌లు, ఏజెన్సీ వారు సరఫరా చేస్తున్న వస్తువులను నాణ్యతగా ఉన్నవి, లేనివి గమనించాలని, నాసిరకంగా ఉన్న వస్తువులను పాఠశాలలకు సరఫరా కాకుండా చూడాలని అన్నారు. అలాగే 20 మంది పిల్లలకు ఒకరు క్యాటరింగ్ మ్యాన్ పవర్ వర్కర్‌ను అందుబాటులో ఉంచాలని, స్విపింగ్ శానిటేషన్, మ్యాన్‌పవర్ కొరకు నియమించబడ్డ సిబ్బందికి తప్పనిసరిగా డ్రెస్‌కోడ్ ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గురుకులం పర్యవేక్షకుడు కృష్ణార్జునరావు, ఏవో నరేందర్, మహిళా డిగ్రీ కళాశాల ఏవో ప్రమీల, గురుకులం, ఈఎంఆర్ఎస్ పాఠశాలల ప్రిన్సిపల్‌లు, గురుకులం సిబ్బంది వరలక్ష్మి, చంటి, గణేష్, శ్రీనివాస్, లిఖిత్ ఏజెన్సీదారులు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే చర్యలు తప్పవు

**-సీఐ సంజీవరావు**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



ట్రాఫిక్, రోడ్డు నియమ నిబంధనలు తెలియని మైనర్లు వాహనాలపై డ్రైవింగ్ చేయవద్దని భద్రాచలం పట్టణ సీఐ వై.సంజీవరావు అన్నారు. పట్టణంలో ఇటీవల మైనర్లు ద్విచక్రవాహనాలపై డ్రైవింగ్ చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడుతూ, బైక్ రేసింగ్‌లకు పాల్పడుతున్నారని స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు పట్టణ ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్ శుక్రవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. వాహనాల నడుపుతున్న మైనర్లను గుర్తించి పోలీసు స్టేషన్‌కు తరలించారు. మైనర్‌లకు, తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు, మోటార్ వాహన, చట్టాలు, రోడ్డు భద్రతా నియమావళిలపై అగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ సంజీవరావు మాట్లాడుతూ.. మైనర్లు తెలిసి తెలియని డ్రైవింగ్‌తో జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని మైనర్ డ్రైవింగ్‌పై స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నామని, మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే కఠినంగా వ్యవహరిస్తూ, మైనర్ డ్రైవింగ్‌లను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులపై, వాహన యజమానులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## నూతన ఐటిడిఏ పీవోను మర్యాదపూర్వకంగా కలిసిన అధికారులు

*భద్రాచలం, ప్రభాతవార్త :*



భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన బీ.రాహుల్‌ను భద్రాచలం, భద్రాద్రికొత్తగూడెం జిల్లా రెవెన్యూ డివిజన్ అధికారులు దామోదర్‌రావు, మధుసూదన్‌లు శుక్రవారం తన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి ఆర్డీవోలను అభినందిస్తూ గిరిజన గ్రామాలలో రెవెన్యూకు సంబంధించిన ఏమైనా భూ సమస్యలు కానీ, గిరిజనుల భూ సమస్యలు ఏమైనా ఉంటే గిరిజనులకు ఇబ్బందులు కలగకుండా తప్పనిసరిగా పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని ఆర్డీవోలకు సూచించారు. అనంతరం ఖమ్మం, భద్రాచలం ఐటిడిఏ డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణిలు మణెమ్మ, విజయలక్ష్మి, ఆర్సీవో గురుకులం వెంకటేశ్వరరాజు, గురుకులం కళాశాల ప్రిన్సిపల్ నరసింహారావు, వైరా, భద్రాచలం, ఖమ్మం, దమ్మపేట, ఇల్లందు, జహీరు ద్దీన్, నరసిం హారావు, రూపాదేవి, చంద్రమో హన్, రాధమ్మ, భద్రాచలం తహసిల్దార్ శ్రీనివాస్,



బీ.ఈడీ కళాశాల ప్రిన్సిపల్ వీరునాయక్, డీఎం జీసీసీ దావీదు అభినందనలు తెలిపారు. అనంతరం నూతన పీవో మాట్లాడుతూ .. ఆదివాసీ గిరిజన కుటుంబాల సంక్షేమం, గిరిజన విద్యార్థిని, విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఏజెన్సీ ఏరియాలో పనిచేస్తున్నామని, వారికి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా మన వంతు సహాయ సహాకారాలు అందించాలని వారికి సూచించారు.

## అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించిన ఐటిడిఏ పీవో

*భద్రాచలం, ప్రభాతవార్త :*



గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుప బడుతున్న తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల (బాలికలు) ఖమ్మంలో డిగ్రీ చదివిన విద్యార్థినిలు జాయింట్ అడ్మిషన్ టెస్టు రాసి అత్యుత్తమ ర్యాంకులతో వివిధ కోర్సులలో సీట్లు సంపాదించి తోటి విద్యార్థినిలకు విద్యపట్ల మక్కువ కలిగించి వారిలో స్ఫూర్తి నింపడానికి మార్గదర్శకులుగా నిలవడం చాలా సంతోషమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ అన్నారు. శుక్రవారం తన ఛాంబర్‌లో సుజాతనగర్ మండలం, ఉప్పరిగూడెం గ్రామానికి చెందిన లిఖిత, జనరల్ అడ్మిషన్ టెస్టు ఫర్ ఫిజిక్ట్ రాసి 4365 ర్యాంకుతో బొంబాయిలోని ఐఐటీ ఎమ్మెస్సీ ఫిజిక్స్‌లో సీటు సంపాదించిందని, కూసుమంచి మండలం కోకియా తండ్రా గ్రామానికి చెందిన బానోత్ శ్రావణి, ఎనర్జీ సైన్స్ టెస్ట్ రాసి 4569 ర్యాంకు సంపాదించి బొంబాయి ఐఐటీలో ఇంజనీరింగ్‌లో సంపాదించిందని, దుమ్ముగూడెం మండలం మండలం పెద్ద బండిరేవు గ్రామానికి చెందిన సోయం వాసవి, ఎమ్మెస్సీ కెమిస్ట్రీ కోర్సు రాసి 4906 ర్యాంకుతో ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం బిలాయ్‌పూర్‌ఐఐటీ కెమిస్ట్రీలో సీటు సంపాదించిందని ఆయన అన్నారు. డిగ్రీ కోర్సులో అత్యుత్తమ మార్క్‌లతో పాసై ర్యాంకులు సాధించి కళాశాలకు, వారి గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావడం చాలా సంతోషమని, ఈ విద్యార్థినిలను ఆదర్శంగా తీసుకుని తోటి విద్యార్థినిలు కూడా అత్యుత్తమ మార్కులతో పాసై మంచి పేరు తేవాలని కోరుతూ మంచి ర్యాంకులు సాధించిన బాలికలకు, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, తల్లిదండ్రుల సమక్షంలో ప్రోత్సాహక బహుమతులు అందించి, ఈ విద్యార్థినిలపై చదువులు చదవడానికి గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఆర్థిక సహాయం అందించడానికి కృషి చేస్తానని అన్నారు. విద్యార్థినిలు, అత్యుత్తమ మార్కులు సాధించి సీట్లు సాధించడానికి కృషి చేసిన కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులకు, విద్యార్థులకు అభినందిస్తూ ఐఐటీలో కూడా మంచి ర్యాంకులు సాధించి మంచి ఉద్యోగం స్థిరపడాలని ఆయన వారిని ఆశీర్వదించారు. గురుకులం ఆర్సీవో వెంకటేశ్వరరాజు, కళాశాల ప్రిన్సిపల్ మానస, అధ్యాపకులు శ్రీవాణి, స్వాతి, హరీష్, విద్యార్థినిల తల్లిదండ్రులు శంకర్, మంగమ్మ, చంద్రు, సుల్మా, నరసింహారావు, నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ ఆఫీసర్ పోస్టుకై ధరఖాస్తుల ఆహ్వానం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో ఉద్యోగ నియామకం కోసం ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మెడికల్ సూపరింటెండెంట్ డా.రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏఆర్టీ సెంటర్ కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఒక మెడికల్ ఆఫీసర్ పోస్టు భర్తీ చేస్తామన్నారు. ఎంబీబీఎస్ పూర్తిచేసిన వారు అర్హులన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత ధృవపత్రాలతో జూన్ 29 నుంచి జూలై 5వ తేదీ సాయంత్రం 4 గంటల్లోగా ఏఆర్టీ సెంటర్, రూమ్ నెంబర్ 38లోపు ధరఖాస్తులు సమర్పించాలన్నారు. వివరాలకు డాటా మేనేజర్ ( 9963130775) సెల్ నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## బొగ్గు వేలంపాటను నిలిపివేయాలి -సీపీయం

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



బొగ్గు వేలంపాటను తక్షణమే నిలిపివేయాలని కోరుతూ సీపీయం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ నందు ప్లకార్డులు చేతపట్టుకుని శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బీ.నర్సారెడ్డిలు మాట్లాడుతూ .. బొగ్గు బావులు వేలంపాట ద్వారా ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పాలని కేంద్ర ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని అన్నారు. మంచిర్యాల జిల్లాలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాక్‌ను కేంద్ర బీజేపీ ప్రభుత్వం వేలం వేస్తున్నదని సింగరేణి కంపెనీ కూడా ప్రైవేటు సంస్థలతో పాటు వేలంపాటలు పోటీ పడాలని అనుకోవడం సరైంది కాదని అన్నారు. బొగ్గు బాక్కులను సింగరేణి సంస్థ ద్వారా ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. బొగ్గు సంస్థలను ప్రైవేటీకరణ చేసేందుకు ఈ వేలంపాటలకు పూనుకుంటుందని వారు మండిపడ్డారు. ఈ ప్రమాదాన్ని దేశప్రజలు, కార్మికులు తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటరామారావు, సున్నం గంగా, ఎన్.లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు డీ.సీతాలక్ష్మి, ఎన్.నాగరాజు, జీవనజ్యోతి, జీ.లక్ష్మీకాంత్, ఎస్.భూపేంద్ర, శాఖ కార్యదర్శులు డీ.రామకృష్ణ, రాధా, జీ.నాగలక్ష్మి, ధనలక్ష్మి, సక్కుభాయి, సీ.హెచ్.వెంకటరమణ, జానమ్మ, పిల్ల వెంకన్న, సౌభాగ్యం, హలీమా తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యకు పాల్పడిన వృద్ధురాలిని కాపాడిన బ్లూకోల్ట్స్ పోలీసులు

**-అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



శుక్రవారం భద్రాచలంలోని గోదావరి నది స్నానఘట్టాల వద్ద గోదావరి నదిలో దిగి ఓ వృద్ధురాలు ఆత్మహత్యకు పాల్పడగా గమనించిన భద్రాచలం బ్లూ కోల్ట్స్ సిబ్బంది సకాలంలో స్పందించి కాపాడారు. కొత్తగూడెంలోని రామవరం కాలనీకు చెందిన భారతి అనే వృద్ధురాలు కడుపు నొప్పితో బాధపడుతూ తన పిల్లలను ఇబ్బంది పెట్టలేక ఆత్మహత్యకు పాల్పడటానికి ప్రయత్నించినట్లు వృద్ధురాలు పేర్కొంది. సిబ్బంది హుటాహుటిన చికిత్స నిమిత్తం భద్రాచలం ఏరియా ఆసుపత్రికు తరలించారు. దీంతో సకాలంలో స్పందించి వృద్ధురాలి ప్రాణాలు కాపాడిన బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్లైన సురేంద్ర, జంపయ్యలను జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు, ఏఎస్పీ పరితోష్ పంకజ్ ప్రత్యేకంగా అభినందించారు.

## పలు సమస్యలపై అధికారులను నిలదీసిన ప్రజాప్రతినిధులు

### మండల పరిషత్ చివరి పాలకవర్గ సమావేశం



**బోనకల్, జూన్ 28, ప్రభాతవార్త**

పలు సమస్యలపై ప్రజా ప్రతినిధులు అధికారులను నిలదీశారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కంకణాల సౌభాగ్యం అధ్యక్షతన శుక్రవారం జరిగింది. తహసీల్దార్ అనిశెట్టి పున్నం చందర్ పౌర సంబంధాల శాఖపై మాట్లాడుతుండగా పెద్దబీరవల్లి ఎంపిటిసి కర్లకుంట దేవమణి మాట్లాడుతూ అనేక పేద కుటుంబాలు రేషన్ కార్డుల లేక ఇబ్బందులు పడుతున్నారని, కొత్త రేషన్‌కార్డులు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. రేషన్ షాపులకు వెళ్లే కొంతమందికి బియ్యం ఇవ్వడం లేదని, ఆయన దృష్టికి తీసుకొచ్చారు. కొత్త రేషన్ కార్డులకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా ఉన్న రేషన్ కార్డుల్లో కొత్తగా పేర్లు నమోదు కూడా చేసుకోవచ్చన్నారు. మూడు నెలల వరుసగా రేషన్ తీసుకోకపోతే ఆ కార్డు రద్దు అవుతుందని తహసీల్దార్ తెలిపారు. లక్ష్మీపురం సొసైటీ అధ్యక్షులు మాదినేని వీరభద్రం మాట్లాడుతూ గోవిందాపురం ఎల్ గ్రామంలో అసైన్డ భూమిని పేదలు అనేక ఏండ్లుగా సాగు చేసుకుంటున్నారని, ఆ భూమి పైకి వెళ్లిన వారిపై పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేయడం బాధాకరమన్నారు. దీంతో తహసీల్దార్ స్పందిస్తూ ప్రభుత్వ భూములను కాపాడవలసి బాధ్యత అధికారులపై ఉందన్నారు. భవిష్యత్‌లో ప్రభుత్వ భూములను ఉపాధి కోసం వినియోగించడం జరుగుతుందని, గ్రామాల ప్రజలు కూడా అధికారులకు సహకరించాలని అన్నారు. మండల విద్యాశాఖ తరుపున మల్లికార్జున రావు మాట్లాడుతూ బడిబాటలో కొత్తగా 359 మంది విద్యార్థులను చేర్పించినట్టు తెలిపారు. ఇటీవల పదోన్నతుల ద్వారా ఉన్నత పాఠశాలల్లో ఖాళీ పోస్టులన్నీ భర్తీ అయ్యాయని కేవలం 6 పోస్టులు మాత్రమే ఖాళీగా ఉన్నాయన్నారు. మధ్యాహ్న భోజనం బిల్లులు ఇంకా రావల్సి ఉందని తెలిపారు.

పశువైద్యాధికారి ఎర్రగుంట్ల అన్వేష్ మాట్లాడుతుండగా గోవిందాపురంలో ఎల్ పశువైద్యశాలలో వైద్యులు సక్రమంగా ఉండడం లేదని , ఎవరు, ఎపుడు వస్తారో తెలియని అయోమయం పరిస్థితి నెలకొందన్నారు. దీంతో వైద్యాధికారి స్పందిస్తూ అటువంటి పరిస్థితులు తలత్తెకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ ఎర్ర శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ వేసవిలో మంచినీటి ఎద్దడి ఉన్న గ్రామాల్లో ఆరు కొత్తగా బోర్లు వేసినట్టు తెలిపారు. దీంతో మండల ఉపాధ్యక్షుడు గుగులోత్ రమేష్ స్పందిస్తూ బోనకల్‌లో ఎక్కడ బోర్లు వేశారని నిలదీశారు. మండలంలోని బోనకల్, గార్లపాడు, జానకిపురం, కలకోట, రావినూతల గ్రామాల్లో కొత్తగా బోర్లు వేశామని తెలిపారు. గార్లపాడు, బోనకల్ గ్రామాల్లో వేసిన బోర్లలో నీరు పడడం లేదని రామాపురం ఎంపిటిసి ముక్కపాటి అప్పారావు, గుగులోత్ రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎకెపి ఎపిఎం పద్మలత మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరం నుంచి యూనిఫాం కుట్టే బాధ్యతను మండల సమాఖ్యకు అప్పగించారని మహిళా సంఘాల ద్వారా సకాలంలో కుట్టి యూనిఫాం అందజేస్తామన్నారు. మధిర నియోజకవర్గం స్థాయిలో బోనకల్‌లో ఇందిరా డైయిరీ ని ఏర్పాటు చేస్తున్నట్టుతెలిపారు. మండలం నుంచి 4 వేలమందికి అవకాశం ఉందని తెలిపారు. ఆయుర్వేద వైద్యాధికారి తన్నీరు రాంప్రసాద్, ఈజీఎస్ ఏపిఎం బసవోజు కృష్ణకుమారి, మండల ప్రాథమిక వైద్యాధికారిణి వేముల , మండల విద్యుత్ ఏఈ ఉమా మహేశ్వరరావు, వ్యవసాయ అధికారిణి సరిత, గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలపై ఎంపిఓ వ్యాకరణం వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, ఏఈ నవీన్‌కుమార్‌లు తమ నివేదికలు ప్రవేశ పెట్టారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ లకావత్ రాజు, రావినూతల, చిరునోముల ఎంపిటిసిలు కందిమళ్ల రాధ, కోటపర్తి హైమావతి, సొసైటీ అధ్యక్షులు బోయినపల్లి వెంకటేశ్వర్లు, ఏనుగు నాగేశ్వరరావు, ఎక్సైజ్ , ఆర్టీసీ, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

### మండల పరిషత్ చివరి సర్వసభ్య సమావేశం

ఈ పాలకవర్గానికి ఈ సమావేశం చిట్టచివరిది కావడం విశేషం, ఆగస్టు 6తో ఈ పాలకవ ర్గం పదవీ కాలం ముగియనుంది. మండలంలో మొత్తం 13 మంది ఎంపిటిసిలు ఉండా మోటమర్రి ఎంపిటిసి అనారోగ్యంతో మృతి చెందారు. 12 మంది ఎంపిటిసిలు ఉన్నారు ఈ చివరి సమావేశానికి ఎంపిపి కంకణాల సౌభాగ్యం, రామాపురం, రావినూతల, పెద్దబీరవల్లి, బోనకల్, చొప్పకట్లపాలెం ఎంపిటిసిలు మాత్రమే హాజరయ్యారు. మిగతా వారు గైర్హాజరు అయ్యారు. అదేవిధంగా అధికారుల హాజరు శాతం కూడా అదేవిధంగా ఉంది.

## పీవీ.నర్సింహారావు జయంతి వేడుకలు



**మధిరరూరల్, జూన్ 28, ప్రభాతవార్త:**

మాజీ ప్రధాని పీవీ.నర్సింహారావు జయంతి వేడుకలను శుక్రవారం మండల కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీ.నర్సింహారావు చిత్రపటానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం అపూర్వమైన ఆర్థిక మందగమనాన్ని చూస్తున్న సమయంలో ఆర్థికవేత్త మన్మోహన్‌సింగ్‌ను ఆర్థిక మంత్రిగా పీవీ.నర్సింహారావు ఎంచుకున్నారన్నారు. మాజీ ప్రధాని దివంగత పీవీ.నర్సింహారావు దార్శనికుడని భారతదేశ ఆర్థిక పరివర్తన, దేశ నిర్మాణానికి ఆయన చేసిన విపరీతమైన సహకారం ఎల్లప్పుడూ గౌరవించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మునుగోటి వెంకటేశ్వరరావు, షేక్.జహంగీర్, షేక్.జాకీర్ హుస్సేన్, షేక్.బాజీ, కర్నాటి రామారావు, నిడమానూరి వంశీకృష్ణ, పత్తేవరపు సంగయ్య, సంపసాల రామకృష్ణ, తలుపుల వెంకటేశ్వర్లు, బొల్లెద్దు రాజేంద్ర, కోట నాగరాజు, మాగం ప్రసాద్, మైలవరపు చక్రి, ఆవుల శ్రీను పాల్గొన్నారు.

## 12 వేలు వంట సామాగ్రి వితరణ



**చింతకాని,జూన్ 28, ప్రభాతవార్త :**

మండల పరిధిలో రామకృష్ణాపురం గ్రామంజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వంట సామాగ్రి లేకపోవడంతో కన్నెబోయిన లక్ష్మయ్య ఫౌండేషన్ ఛైర్మన్ కన్నెబోయిన సీతారామయ్య వంట సామాగ్రి వితరణ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న పాఠశాలలకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఉద్దేశంతో 12 వేల రూపాయల వంట సామాగ్రిని వితరణ చేశామన్నారు అంతేకాకుండా కన్నెబోయిన లక్ష్మయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టనన్నారు. ఈ స్కూల్లో కూడా పూర్వ విద్యార్థులు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారని ఈ పాఠశాలలో చదివినటువంటి ప్రతి ఒక్కరూ అత్యంత ఉన్నత స్థానంలో ఉన్నారని వారిలో సినీ సంగీత దర్శకులు వందేమాతరం శ్రీనివాస్, డాక్టర్ గుండపల్లి సత్యనారాయణ, సైంటిస్టులు లాయర్లు ఉన్నత ఉద్యోగస్తుల తో పాటు వ్యాపారస్తులు ఉన్నారని, ఈ స్కూల్ కి సంబంధించి ఏ సమస్య వచ్చినా ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మాత్యులు శ్రీనివాస్ రెడ్డి తో అత్యంత దగ్గరగా ఉండటంతో ఎటువంటి సమస్యలు వచ్చినా పరిష్కారం కోసము నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సేవాగుణం అన్నది మహోన్నతమైనది సీతారామయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో టీచర్స్, గాదె రామారావు, ఊశికల లక్ష్మీనారాయణ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**రఘునాథపాలెం, జూన్ 28, ప్రభాతవార్త:**

29వ తేది శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం జరుగుతుందని రోటరీనగర్ ఏఇ డి.ఆశోక్ తెలిపారు. విద్యుత్ ఉపకేంద్రాల్లో మరమ్మత్తులు దృష్టిలో పెట్టుకొని నిర్దేశించిన సమయ వేళల్లో సరఫరా ఉండదని పేర్కొన్నారు. 11కెవి డైరీ ఫీడర్ నందు ఉదయం 8గంటల నుండి 11గంటల వరకు పోలీస్ కాలనీ, రాఘవయ్యనగర్, రాధాకృష్ణనగర్, మమతారోడ్, వరదయ్యనగర్, ఇందిరానగర్ ప్రాంతాల్లో నిలిపివేయబడుతుంది. రోటరీ నగర్ ఉపకేంద్ర పరిధిలోని మైసమ్మ టెంపుల్ ఫీడర్ ద్వారా11కెవి నందు ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు మమతారోడ్డు సబ్ స్టేషన్ వరకు అసౌకర్యం కలుగుతుందని తెలిపారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## పీవీ నరసింహారావు కి ఘన నివాళులు



**ముదిగొండ, జూన్ 28, ప్రభాతవార్త :**

ఈ రోజు ఎర్రుపాలెం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థిత ప్రజ్ఞుడు, బహుభాషాకోవిదుడు, నూతన ఆర్థిక విధానాల రూపశిల్పి పూర్వ ప్రధానమంత్రి భారతరత్న శ్రీ పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా వారికి ఏర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు... ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం అపూర్వమైన ఆర్థిక మందగమనాన్ని చూస్తున్న సమయంలో ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్‌ను ఆర్థిక మంత్రిగా పివిఎన్ రావు ఎంచుకున్నారు. నరసింహారావు మన్మోహన్ సింగ్ ద్వయం విప్లవాత్మక ఆర్థిక సంస్కరణలను తీసుకువచ్చింది. మరియు సరళీకరణను అత్యంత ప్రభావవంతమైన పద్ధతిలో ప్రవేశపెట్టింది, ఇది భారతదేశంలో అన్ని రంగాలలో శ్రేయస్సు మరియు అభివృద్ధిని తీసుకువచ్చిందని తన సాహసోపేత ఆర్థిక సంస్కరణల ద్వారా భారతదేశాన్ని సుసంపన్నం మరియు స్వావలంబన పథంలో నడిపించిన మాజీ ప్రధాని దివంగత పీవీ నరసింహారావు దార్శనికుడని భారతదేశ ఆర్థిక పరివర్తన మరియు దేశ నిర్మాణానికి ఆయన చేసిన విపరీతమైన సహకారం ఎల్లప్పుడూ గౌరవించబడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బండారు నరసింహారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనుమోలు వెంకటకృష్ణారావు, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్, క్లస్టర్ ఇంచార్జ్ కంచర్ల వెంకట నరసయ్య శీలం వెంకటరామిరెడ్డి, గుడేటి బాబురావు, కడియం శ్రీనివాసరావు, నన్నపనేని రామారావు, ఎస్టీ సెల్ బాణావత్ శీను, బుర్ర వెంకటనారాయణ, జనార్ధన్, షేక్ బాజీ, దేవరకొండ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## సమస్య ఉందన్నా అంటే నేనున్నాంటున్నా యుగేందర్

**కార్పొరేషన్, జూన్ 28, ప్రభాతవార్త:**



నగర పాలక సంస్థ పరిధిలోని ఏ డివిజన్‌లోనైనా సమస్య ఉందని తెలిస్తే వెంటనే సమస్యాత్మక ప్రాంతాలను చూసేందుకు తక్షణమే స్పందిస్తున్న యువతరం యువ నేత తుమ్మల యుగేందర్ నేనున్నాంటూ ప్రజలకు అవసరమయ్యే తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తున్నారు. ఈ నేపధ్యంలో ఖమ్మం నగరంలోని 18వ డివిజన్‌లో శుక్రవారం ఆయన పర్యటించారు. అక్కడ ప్రజల నుండి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆ సమస్యలను సంబంధిత అధికారులకు తెలియపర్చి పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. 18వ డివిజన్‌లో సీతారామ నగర్ ఏరియాలో పర్యటించి పలువురు విన్నపాలను తీసుకొని తక్షణమే వారి దగ్గరకు వెళ్లి ఆ ప్రాంతంలో పర్యటించారు. ఆ ప్రాంతంలో రోడ్ల మధ్యలో కరెంట్ స్థంబాలు, డ్రైనేజ్ సమస్య, రోడ్ల ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

# కార్మికులు కమిషనర్‌తో జరిపిన చర్చలు విఫలం



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:* ఇల్లెందు పురపాలకంలో కార్మికులు నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా కార్మిక సంఘ నాయకులు, కార్మికులతో కమిషనర్ జరిపిన చర్చలు విఫలమైనట్లు కార్మిక సంఘం నేతలు పేర్కొన్నారు. కార్మికుల బకాయి వేనాలు, ఏరియర్స్, పీఎఫ్, మేడే కానుక వెంటనే చెల్లించాలంటూ సమ్మెబాట పట్టారు. ఈ నేపథ్యంలో శుక్రవారం కార్మిక సంఘం నాయకులు, కార్మికులతో కమిషనర్, మేనేజర్ చర్చలు జరిపారు. ఈ చర్చలలో భాగంగా కార్మికులు పీఆర్సీ, మేడే కానుక, పెండింగ్ సమస్యల పరిష్కారానికి పురపాలకంలో నిధులు లేవని కమిషనర్ పేర్కొన్నట్లు నాయకులు తెలిపారు. కనీసం ఒక నెల జీతం, మేడే కానుకనైనా చెల్లించాలని డిమాండ్ చేయగా ప్రస్తుతం చెల్లించలేమని సోమవారం జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి నివేదికను అందజేస్తామని అధికారులు పేర్కొన్నారని దీనికి కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు ఒప్పుకోలేదని తెలిపారు. దీంతో తామ సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మెను కొనసాగిస్తామని తమ ఇబ్బందులను అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. తమ పిల్లలను పాఠశాలలకు పంపించేందుకు పుస్తకాలు సైతం కొనివ్వలేని దుస్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనా సమ్మెను కొనసాగిస్తామని ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. చర్చల్లో నాయకులు షేక్ యాకూబ్ షావలి, టి కృష్ణ, నాయిని కృష్ణ, భారతి, భూలక్ష్మి, ఉమా, చుక్క రామచందర్, సంజీవ్ పాల్గొనగా అనంతరం జరిగిన ఆందోళనలో వీరన్న, గురునాథం, మహేశ్, కుమార్, సంధ్య, ఎల్లాబాయ్, వరలక్ష్మి, భాగ్యమ్మ, రాజమ్మ, వెంకట్మ, పుష్ప, వేణు, సాంబరావు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మిక సమగ్ర చట్టానికి వినతి



*గుండాల, ప్రభాతవార్త:* దేశంలో 60శాతం మంది వ్యవసాయ రంగంలో పనిచేస్తున్నారని వారిలో 14 కోట్ల మంది వ్యవసాయ కార్మికులు ఉన్నారని వారి శ్రేయస్సుకై వ్యవసాయ కార్మిక సమగ్ర చట్టాన్ని చేయాలని ఏఐకేఎంఎస్ ఇల్లెందు డివిజన్ అధ్యక్షులు బొర్రా వెంకన్న, గుండాల మండల అధ్యక్షులు తెల్లం రాజు అన్నారు. శుక్రవారం ఈ మేరకు గుండాల మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి సంబందించిన ప్రతి పనిలో రైతులు తమ చెమటోడ్చుతున్నప్పటికీ చాలీ చాలని వేతనాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ కార్మికుల సమగ్ర చట్టం చేపట్టి రోజుకు కనీస వేతనం రూ.600 చెల్లించాలని డిమాండ్ చేశారు. గత కేంద్ర ప్రభుత్వ పాలనలో 10 సంవత్సరాలు వ్యవసాయ కూలీల సంక్షేమాన్ని విస్మరించారని కార్పొరేట్ ధవంతులకు రూ.30లక్షల కోట్లు మాఫీ చేసి బడా పెట్టుబడిదారులకు రూ.55 లక్షల కోట్లు సంపాదించి పెట్టారని అన్నారు. వెంటనే రైతుల సంక్షేమానికి ప్రభుత్వం నడుం బిగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మాస్ లైన్ నేతలు పాల్గొన్నారు.

# కేంద్ర బొగ్గు, గనుల శాఖా మంత్రిని కలిసిన సుధాకర్‌రెడ్డి





*కొత్తగూడెం, జూన్ 28 - ప్రభాతవార్త:* కేంద్ర బొగ్గు, గనుల శాఖా మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కిషన్‌రెడ్డిని ఢిల్లీలోని శాస్త్రీభవన్‌లో మాజీ ఎమ్మెల్యే, కర్ణాటక, తమిళనాడు బీజేపీ జాతీయా కో ఇంచార్జి డాక్టర్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. సింగరేణి గనులకు సింగరేణి సంస్థకే అప్పగించాలని, వాటిని వేలంలో పెట్టవద్దని కోరారు. గౌరవ మంత్రివర్గం అనుకూలమైన సమయం ప్రకారం జిల్లాకు చెందిన బీజేపీ ప్రతినిధి బృందం సింగరేణి సంస్థకు సంబంధించిన విషయాల గురించి అధ్యయనం చేసి మంత్రికి మెమోరాండం సమర్పించాలని అన్నారు. సంస్థ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు. అదే విధంగా పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

## సహకార సంఘాల్లో వరి విత్తనాలు సిద్ధం

*రఘునాథపాలెం, జూన్ 28, ప్రభాతవార్త:* ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో రైతులకు అవసరమగు వరి ఫౌండేషన్ బిపిటి 5204 విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి ఇంటూరి భాస్కరరావు తెలిపారు. రఘునాథపాలెం మండలంలోని మంచుకొండ,వెంకటాయపాలెం, రఘునాథపాలెం సొసైటీల్లో ఉన్నటువంటి విత్తనాలకోసం రైతులు తమ తమ ఆధార్‌కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకం, జిరాక్స్ పత్రాలు వెంట తీసుకువెళ్లి కొనుగోలు చేసుకోవాలన్నారు. 25కేజీల బరువుకలిగిన విత్తన సంచి ధర రూ.1038 చెల్లించి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## నేడు న్యాయవాదులకు కొత్త చట్టాలపైన తరగతులు

*ఖమ్మం లీగల్,జూన్ 28, ప్రభాతవార్త:* ఐఎఎల్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10.30గంటలకు ఖమ్మం పట్టణంలో గట్టయ్య సెంటర్‌లో ఉన్న డిపిఆర్‌సి బిల్డింగ్‌లో న్యాయవాదులకు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన చట్టాలపైన తరగతులను నిర్వహిస్తామని ఈ తరగతులను బోధించటానికి వరంగల్ సీనియర్ న్యాయవాది గంటా విద్యాసాగర్‌రెడ్డి పాల్గొంటారని ఐఎఎల్ అధ్యక్షుడు షేక్ లతీఫ్, కార్యదర్శి ఒరుగంటి శేషగిరిరావులు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

# క్షణికావేశంలో ఇల్లు దగ్ధంపై కేసు నమోదు

*రఘునాథపాలెం, జూన్ 28, ప్రభాతవార్త:* ఆమె ఒంటరి మహిళ, దిక్కు మొక్కు ఎవ్వరూ లేరు. కొంతకాలంగా సహజీవనం సాగిస్తున్నాడు. నిలువ నీడ లేకుండా చేశాడు. అత్తమీద కోపం దుత్తమీద అన్న సామెతగా క్షణికావేశంలో ఇంటిని తగలబెట్టాడు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రఘునాథపాలెం మండలం పువ్వాడ నగర్ కాలనీకి చెందిన ఓ మహిళ భర్త నుంచి 2013లో విడాకులు తీసుకుంది. ఆనాటి నుంచి ఖమ్మం నగరంలోని మామిళ్లగూడెంలో నివసిస్తున్న ఉపేందర్ అనే వ్యక్తితో సహజీవనం చేసింది. కొంత కాలం తర్వాత అతను రౌడీషీటర్ అని తెలిసి దూరంగా పెట్టింది. అప్పటి నుండి సహజీవన మహిళపై కోపం పెంచుకున్న ఉపేందర్ ఇంట్లో లేని సమయంలో ఇంటికి పెట్రోల్ పోసి తగలబెట్టాడు. ఈ ప్రమాదంలో ఇంట్లో సామాగ్రి మొత్తం పూర్తిగా దగ్ధమైంది. సుమారు లక్ష రూపాయలు ఆస్తినష్టం వాటిల్లిందని బాధితురాలు లింగేశ్వరి పోలీసులకు ఫిర్యాదు చేసింది. సిఐ తుమ్మలపల్లి శ్రీహరి కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## గ్రూప్-2 పరీక్ష తేదీలను మార్చాలి




*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:* జులై 17 నుంచి 31 వరకు జరిగే డీఎస్సీ పరీక్షకు సిద్ధమవుతూ వెంటనే ఆగష్టులో గ్రూప్-2 పరీలకు సన్నద్ధమవడం కష్టతరంగా ఉంటుందని ఫలితంగా గ్రూప్-2 పరీక్షలను రాసే అవకాశంను అభ్యర్థులు కోల్పోతారని పరీక్షా తేదీలను మార్చాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు హరీశ్‌గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక సంఘం కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ముఖ్యనాయకులు సమావేశంలో ఆయన పాల్గొని మట్లాడారు. 15 సంవత్సరాల తర్వాత వచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లకు సంబందించి గత ప్రభుత్వ హయాంలో జరిగిన పొరపాట్లను పునరావృతం కాకుండా గ్రూప్-1 కేటగిరిలో ప్రస్తుత ప్రభుత్వం 1:100 పెంచాలని అన్నారు. గ్రూప్-2 పరీక్షలకు సన్నద్ధమవ్వాలంటే కనీసం మూడు మాసాల సమయం పడుతుందని ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని పరీక్షలను డిశంబర్ మాసంలో నిర్వహించేలా తేదీలను మార్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి సాయి, పీటర్, శరత్ పాల్గొన్నారు.

## ఆటోడ్రైవర్లకు కొత్త చట్టాలపై అవగాహన



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:* ఇల్లెందులో ఆటో డ్రైవర్లకు కొత్త చట్టాలపై సిఐ బత్తుల సత్యనారాయణ అవగాహ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి చట్టాల గురించి వివరించారు. శుక్రవారం స్థానిక కొత్తబస్టాండ్ అడ్డా వద్ద జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆటో యూనియన్లు, డ్రైవర్లతో మాట్లాడారు. ప్రతి ఆటోకు నెంబర్ ప్లేట్ కలిగి ఉండాలని, ఆటోలు లైసెన్సు, ఇన్సురెన్స్ లేకుండా నడపకూడదని తెలిపారు. వాహనాలకు సంబందించిన ధృవపత్రాలను కలిగి ఉండాలని నిబంధనల ప్రకారం యూనిఫాం ధరించి వాహనాలను నడపాలని సూచించారు. ముఖ్యంగా మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదని ఎటువంటి అసాంఘీక కార్యకలాపాలకు తావివ్వకుండా జాగ్రత్తలను పాటించాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ చట్ట ప్రకారం ముందుకు సాగాలని ఉపేక్షిస్తే సహించేది లేదని చట్టప్రకారం చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సందీప్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## కామేపల్లి సొసైటీ కార్యాలయంలో ప్రత్యేక జనరల్ బాడీ సమావేశం

*కామేపల్లి, జూన్ 28 ప్రభాతవార్త:* కామేపల్లి సొసైటీ కార్యాలయంలో రైతు బంధు పథకంపై శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు సిఇవో గాదె నాగయ్య శుక్రవారంతెలిపారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమావేశంలో పలు సలహాలు,సూచనలు చేయడం జరుగుతుందన్నారు. మండల పరిధిలోని రైతులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పాలకవర్గ సభ్యులు సకాలంలో పాల్గొని ఈ సమావేశంను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# రాష్ట్రాన్ని పామాయిల్ హబ్ చేయడమే లక్ష్యం

-రైతులందరి కోరికి టన్ను రూ.15వేలు-నిర్భయంగా పామాయిల్ సాగుచేయవచ్చు
-రైతులకు ఉపయోగపడే విధంగా వార్తలు ఉండాలి-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





**అశ్వారావుపేట రూరల్/ దమ్మపేట, జూన్ 28 ప్రభాతవార్త:**
రాష్ట్రాన్ని పామాయిల్‌హబ్ చేయడమే తనలక్ష్యమని, రైతుకు అన్ని విధాలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహాయ సహకారాలు ఉంటాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం అశ్వారావుపేట, అప్పారావుపేట పామాయిల్ కర్మాగారాలను ఆయిల్‌ఫెడ్ నూతన ఎండి యాస్మిన్ భాషా ఐఎఎస్‌తో కలిసి సందర్శించారు. ఈ క్రమంలో కర్మాగారాల్లో క్రషింగ్ విధానం, గెలల నిల్వలు, ఇతర అంశాలను పరిశీలించారు. అనంతరం అశ్వారావుపేటలో ఆయిల్‌ఫెడ్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో తుమ్మల మాట్లాడారు. హార్టికల్చర్‌లో ప్రధానమైన పంట పామాయిల్ పంట అని అన్నారు. భారతదేశంలో 100మెట్రిక్ టన్నుల క్రూడ్ ఆయిల్ కావల్సి ఉండగా ప్రస్తుతం 3.96మెట్రిక్ టన్నులు మాత్రమే సాగు ద్వారా వస్తుందని ఇంకా దాదాపు 96మెట్రిక్ టన్నులు కావల్సి ఉందన్నారు. కాబట్టి రాబోయే కాలంలో పామాయిల్‌కు ఎట్టి పరిస్థితుల్లో డిమాండ్ తగ్గే అవకాశం లేదని కావున రైతులు నిర్భయంగా పామాయిల్ పంటను పండించుకోవచ్చన్నారు. దాదాపు 35 ఏళ్ళ క్రితం ఈ ప్రాంతంలో పామాయిల్ పంట ప్రారంభించగా సాగుచేస్తున్న రైతులు ఇప్పటికే వాటి ఫలాలను అనుభవిస్తున్నారని అన్నారు. తదనంతరం నాకు ప్రభుత్వంలో అవకాశం వచ్చినప్పుడల్లా ఈ ప్రాంతంలో పామాయిల్ వృద్ధిపై దృష్టిసారించానన్నారు. గతంలో ఇక్కడ ఖాళీ చేనులు ఉండటంతో విద్యుత్‌లైన్‌లు వాటిమీద నుండి వెళ్ళడం జరిగిందని ఇప్పుడు పామాయిల్ పంటలు సాగు అవుతుంగా ఆ విద్యుత్‌లైన్‌ల వలన ఏర్పడిన ఇబ్బందులను గుర్తించి వాటి పరిష్కారానికి కృషిచేస్తున్నామని అన్నారు. విద్యుత్‌శాఖ మంత్రితో మాట్లాడి షిఫ్టింగ్ చార్జీలు లేకుండా రైతుల స్వంత ఖర్చులతో విద్యుత్‌లైన్‌లను పక్కకు మార్చుకునేలా కృషిచేస్తానని అన్నారు. రాబోయే రోజుల్లో సత్తుపల్లి, వేంసూరు ప్రాంతాలో్ల పామాయిల్ కర్మాగారాలు ఏర్పాటు కునున్నాయన్నారు. రాష్ట్రంలో 31 జిల్లాల్లో 10లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు చేయడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వార్తలు ద్వారా రైతులకు లేనిపోని అనుమానాలు రానీయవద్దని ఏదైనా సమస్య ఉంటే మీ యొక్క సలహాలు, సూచనలు ఇచ్చి అధికారులతో మాట్లాడాలన్నారు. రైతు వెనకడుగు వేయడం ద్వారా వ్యవస్థ దెబ్బతినే ప్రమాదం ఉందని తద్వారా రైతులు ఇబ్బంది పడతారని అన్నారు. ఎంతో పవిత్రమైన వృత్తిలో ఉన్న మీరు రైతులకు అండగా ఉంటూ మీ యొక్క అమూల్యమైన సలహాలు అందించాలని అన్నారు. మన ప్రాంత పామాయల్ తోటల ద్వారా వచ్చే ఓఇఆర్ శాతం బట్టే ధరలు నిర్ణయించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. రైతుకు కనీసం టన్నుకు రూ.15వేలు వస్తే రైతుకు భరోసాగా ఉంటుందని దీంతో పాటు పెరుగుతున్న ఖర్చుల నేపథ్యంలో అదనపు ఆదాయం అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఇందుకు గాను అంతర్‌పంటల సాగు ద్వారా మంచి ఆదాయం పొందవచ్చునని అన్నారు. రైతు నిలబడాలంటే అంతర్ పంట చాలా ముఖ్యమని ప్రస్తుతం కోకోకు మంచి ధర ఉందని తెలిపారు. అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలతో పాటు పిజి కళాశాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని తద్వారా ఈ ప్రాంత రైతులకు మరింత ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. పామాయిల్ సాగు చేయడం ద్వారా శాశ్వతంగా పేదరికం నుండి బయట పడటం ఖాయమని, వారి యొక్క జీవన శైలి మారిపోతుందని అన్నారు. రైతుకు తన శాయశక్తులా ఏ రూపంలో మేలు జరిగినా అది కార్యరూపం దాల్చేందుకు కృషిచేస్తానని నాకు ఈ ప్రాంత ప్రజలు రాజకీయంగా మంచి అవకాశం ఇచ్చారని అన్ని విధాలా అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఆయిల్‌ఫెడ్ ఎండి ఎస్‌కె యాస్మిన్ భాషా ఐఎఎస్, జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి, ప్రోజక్ట్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, కల్యాణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వీరస్వామికి ఘనసత్కారం



**దమ్మపేట రూరల్ ప్రభాతవార్త :**
చీపురుగూడెం ఆశ్రమ ఉన్నతపాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న కారం వీరస్వామి ని పాఠశాల అధ్యాపక బృందం శుక్రవారం ఘనంగా సత్కరించింది. విశ్రాంతి ఉద్యోగి, గత 10 సంవత్సరాల కాలం వరకు పెద్దగొల్లగూడెం ఆశ్రమ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయునిగా ఉద్యోగ భాధ్యతలు నిర్వహించిన వజ్జా శ్రీనివాసరావు మాష్టారు వీరస్వామి కి పుష్పగుచ్చం అందించి, శాలువాతో సత్కరించారు. వజ్జా మాట్లాడుతూ ఉద్యోగ నిర్వహణలో నిజాయితీగా, సక్రమంగా విధులు నిర్వహించేవారన్నారు. అనంతరం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు భద్రమ్మ మాట్లాడుతూ ఈ పాఠశాలలో ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన కాలం నుండి ఏ ఒక్కరితో మనస్పర్ధలు రాకుండా, అందరితో కలిసిమెలిసి ఉండేవారని అన్నారు. విద్యార్ధులకు పాఠ్యాంశాలు భోదించే సమయంలో కఠినంగా వ్యవహరించే వారని, ఎందుకు సార్ అంతగా సీరియస్‌గా వ్యవహరిస్తున్నారని ప్రశ్నించినప్పుడు చిరునవ్వుతో సమాధానమిస్తూ , విద్యార్ధుల భవిష్యత్ కోసం ఉపాధ్యాయునిగా నేను అలా లేకపోతే వారి భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా తయారవుతోందని, ఉపాధ్యాయ వృత్తి అన్నింటికన్నా భాధ్యతాయుతమైనదని చెప్పేవారన్నారు. ఎవరిపైన వ్యక్తిగతంగా రాగద్వేషాలు లేవని, కేవలం ఉద్యోగ ధర్మం ప్రకారం మాత్రమే విద్యార్థులతో కఠినంగా వ్యవహరించి ఉండవచ్చునేమో గానీ తన స్వార్ధం కోసం కాదనే అభిప్రాయాన్ని సన్మాన గ్రహీత వీరస్వామి వెల్లడించారు. తాను విధులు నిర్వహించిన సమయంలో తనతోటి సహచర ఉద్యోగులు తనను ఎంతో ఆప్యాయతాను రాగాలతో స్వంత మనిషిలా ఆధరించారని, ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఉపాధ్యాయ బృందం చేత గౌరవంగా సత్కరించబడటం తన పూర్వజన్మ సుకృతమని వీరస్వామి కొనియాడారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పామాయిల్ గెలల కుంభకోణంపై హైకోర్టులో విచారణ

**దమ్మపేట, జూన్ 28 ప్రభాతవార్త:**
పామాయిల్ గెలల కొనుగోలు, రవాణాలో జరిగిన అవినీతి కేసులో తెలంగాణ ఆయిల్‌ఫెడ్ అశ్వారావుపేట జోన్ పామాయిల్ గ్రోవర్స్ సొసైటీ తెలంగాణ హైకోర్టులో డబ్ల్యూఎ/777/2024 కేసు దాఖలు చేసింది. దీనిపై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, అనిల్ కుమార్ జూకంటిల ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. గ్రోవర్స్ సొసైటీ తరపున సీనియర్ అడ్వకేట్ మల్లిక్, తెలంగాణ ఆయిల్‌ఫెడ్ తరపున హేమేంద్రనాద్ రెడ్డి వాదనలు వినిపించారు. వాదనలు విన్న న్యాయమూర్తులు కేసులు 4వారాలకు వాయిదా వేస్తూ ప్రతివాదుల అందరికి నోటీసులు జారీ చేయడం జరిగిందని గ్రోవర్స్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు ఉమా మహేశ్వరెడ్డి, కొక్కెరపాటి పుల్లయ్యలు ఓ ప్రకటనలో తెలిపారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## మాస్‌లైన్ ఆధ్వర్యంలో ధర్నా



**దమ్మపేట, జూన్ 28 ప్రభాతవార్త:**
ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐఎంఎల్ మాస్‌లైన్ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ముందుగా ప్రధాన వీధుల్లో ప్రదర్శన నిర్వహించిన అనంతరం జరిగిన సభలో మాస్‌లైన్ రాష్ట్ర రాష్ట్ర నాయకలు ముద్దా భిక్షం, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాములు మాట్లాడుతూ నిరుపేదలకు ఉండటానికి ఇల్లు లేక ఇల్లు నిర్మించుకోవడానికి స్థలాలు లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని గ్రామాలలో పట్టణాలలో ఇంటి కిరాయిలు చెల్లించుకోలేక పోతున్నారని అన్నారు. కావున రెక్కాడితే గాని డొక్కాడని పేద ప్రజల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అన్నారు. పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని, వ్యవసాయ కార్మికులకు రూ.12వేల జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో తోడెం దుర్గమ్మ, ముత్యాలరావు, బండి ఆదినారాయణ, కీసరి వెంకటేష్, రాముడు, కాంతారావు, లక్ష్మి, పండూరి వీరబాబు, ముక్తేశ్వరి, గంగాధర నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు అడ్మిషన్‌లు ప్రారంభం



**అశ్వారావుపేట రూరల్, జూన్ 28 ప్రభాతవార్త:**
మండల కేంద్రం అశ్వారావుపేటలో ఈ విద్యా సంవత్సరం నుండి ప్రారంభమైన డిగ్రీ విద్యలో ప్రవేశాలకు అడ్మిషన్‌లను ప్రారంభించారు. ఈ మేరకు శుక్రవారం కళాశాలలో గల కోర్సుల వివరాలు, గ్రూపులకు సంబంధించిన కరపత్రాన్ని కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా ఆవిష్కరంచారు. ఈ మేరకు జారె మాట్లాడుతూ ఈ ప్రాంత విద్యార్తుల సౌకర్యార్ధం అశ్వారావుపేటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ప్రారంభించడం జరిగిందన్నారు. దీంతో విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్ళనవసరం లేదన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అడ్మిషన్‌లను దోస్త్ థర్డ్‌ఫేజ్‌లో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చునని కళాశాలలో బిఎ సిబిసిఎస్, బికాం కంప్యూటర్ అప్లికేషన్, బిఎస్సీ సిబిసిఎస్ లైఫ్ సైన్స్, బిఎస్సీ సిబిసిఎస్ ఫిజికల్ సైన్స్ గ్రూపులకు గాను 60సీట్ల చొప్పున ఇంగ్లీష్ మీడియం విద్య అందుబాటులో ఉందన్నారు. విద్యార్థులు దోస్త్‌యాప్ డౌన్‌లోడ్ చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని వివరాలకు 9290081785, 9963329249 నెంబర్‌లకు సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రాంబాబు, శ్రీనివాస్, చెన్నారావు, వీరారెడ్డి తదితరులు ఉన్నారు.

# ఆశల జల్లులు

## జిల్లా వ్యాప్తంగా 177.0మిల్లీ మీటర్ల వర్షం

ఇప్పటికే విత్తనాలు నష్టపోయిన పత్తి రైతులు
రైతుల్లో ఆశలు నింపుతున్న వాన జల్లులు
జిల్లాలో సగటు వర్షపాతం 8.4 మిల్లీ మీటర్లుగా నమోదు





**ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**

జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న ఒక మోస్తరు వానజల్లులతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. అయితే ఇప్పటికే జూన్ మొదటి వారంలోనే విత్తనాలు వేసిన పత్తి రైతులు పెద్ద ఎత్తున ఆ విత్తనాలు మొలకెత్తక తీవ్రంగా నష్టపోయారు. కాగా ఇటీవల మళ్లీ రెండవసారి విత్తనాలు వేసిన రైతులకు ప్రస్తుతం కురుస్తున్న వానలు ఆశలు కల్పిస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా రెండు లక్షల 36వేల ఎకరాల్లో పత్తిసాగు చేస్తున్నారు. ఇప్పటికే దాదాపు 80 నుంచి 90శాతం భూముల్లో పత్తి విత్తనాలు వేశారు. దాదాపు 50వేల ఎకరాలకు పైగా పత్తి మొక్క మొలవడమే గాక పలు ప్రాంతాల్లో పాటుకు వచ్చింది. కాగా ఎర్రజక్క నేలల్లో వేసిన విత్తనాలు మొలకెత్తకపోవటంతో రైతులు విత్తనాలను రెండుసార్లు కొనుగోలు చేయాల్సిన పరిస్థితులువచ్చాయి. అయితే వ్యవసాయశాఖ అధికారులు సరైన తేమ రాకముందు విత్తనాలు వేయవద్దని రైతులకు అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు. ఆ మేరకు కొన్ని మండలాల్లో రైతులు తేమ సరిపోయే తరుణం వరకు ఆగి విత్తనాలు వేశారు. అయితే జూన్ మొదటి వారంలోనే వర్షాలు కురుస్తాయని నమ్మకంతో దాదాపు 50వేల ఎకరాలకు పైగా పత్తి విత్తనాలు వేసిన రైతులు ఆ విత్తనాలను నష్టపోవాల్సి వచ్చింది. ప్రస్తుతం కురుస్తున్న చిరుజల్లులతో పలుచోట్ల ఇంకా మొలవని పత్తి చేలు కూడా మొలకెత్తే అవకాశాలు ఉన్నాయి. బుధవారం సాయంత్రం వరకు జిల్లా వ్యాప్తంగా కురిసిన వర్షం, నమోదైన వర్షపాతం ఈ విధంగా ఉన్నాయి. జిల్లాలోని తిరుమలాయపాలెం మండలం మినహా అన్నిమండలాల్లోనూ జల్లులు కురిసాయి. అత్యధికంగా సత్తుపల్లి మండలంలో 29.8 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదుకాగా, అత్యల్పంగా బోనకల్లు మండలంలో 1.0మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. అన్ని మండలాల్లో కలిపి 177.0ఎన్ని మీటర్ల వర్షపాతం నమోదు కాగా జిల్లా సగటు వర్షపాతం 8.4మిల్లీ మీటర్లుగా నమోదయింది. సంతోషకరమైన విషయం ఏమంటే ఎంతో కొంత ప్రతి మండలంలోనూ వర్షపాతం నమోదయింది. మండలాల వారీగా వర్షపాతం వివరాలు ఇలా ఉన్నాయి. సింగరేణి 15.0,కామేపల్లి 4.6,రఘునాధపాలెం4.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కాగా, కూసుమంచి 10.2, నేలకొండపల్లి మండలంలో 1.2మిల్లీ మీటర్లు, ముదిగొండ మండలంలో 7.2, చింతకాని1.4, ఖమ్మం అర్బన్ 1.2, కొణిజర్ల 17.0, ఏన్కూరు 4.6, కల్లూరు 5.6, పెనుబల్లి 7.4, సత్తుపల్లి మండలంలో అత్యధికంగా 29.8మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. కాగా వేంసూరు 20.4, తల్లాడ 7.0, వైరా 4.4శాతం వర్షం కురవగా బోనకల్లులో కేవలం ఒక్క మిల్లీ మీటర్ వర్షం మాత్రమే కురిసింది. జిల్లాలో సాధారణ వర్ష పాతం కంటే వర్షపాతం చాలా తక్కువగా ఉన్నప్పటికి ఆలస్యంగానైనా వర్షాలు విస్తారంగా కురిస్తేనే పంటలు పుష్క లంగా పండే అవకాశం ఉంది. ఇప్పటి వరకు వర్షాకాలం ప్రారంభం అయ్యాక భారీ వర్షాలు కురియనే లేదు. జూన్ ప్రారంభంలో ఒక్క సారి మాత్రమే అది ఇల్లందు, కామేపల్లి, కారేపల్లి ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది తప్ప, జిల్లా వ్యాప్తంగా వాతావరణం ఒకరకంగా పొడిగానే ఉందని చెప్ప వచ్చు. ఇప్పటికైనా వర్షాలు సమృద్ధిగా కురవాలని రైతులు కోరు కుంటు న్నారు. అరకొర జల్లులతో కాలం గడిస్తే ప్రస్తుతానికి మొలిచిన మొక్కలు కూడా ఎండి పోయే ప్రమాదం ఉందని రైతులు పేర్కొంటు న్నారు. చినుకు రాలని ప్రాంతాల్లో చిరుజల్లులైన కురుస్తుండడంతో రైతు ల్లో వర్షాలు కురు స్తాయి అనే ఆశలు చిగురుస్తున్నాయి.

# దోసపాటి కన్‌స్ట్రక్షన్‌లో ఘనాపాటి





దోసపాటి వెంకటేశ్వరరావు, ఎస్‌కేటీ ఛైర్మన్

**కొత్తగూడెం- ప్రభాతవార్త:**

"ప్రస్తుత పోటీ ప్రపంచంలో రోజురోజుకు వస్తున్న నూతన టెక్నాలజీని అందిపుచ్చుకొని... కన్‌స్ట్రక్షన్ రంగంలో నిలదొక్కుకోవాలంటే అంత ఆషామాషీ కాదనే చెప్పాలి... ఎందుకంటే కొత్తకొత్త డిజైన్లు, రోజుకొక రకం ఆఫర్లు.. పోటీ పడుతూ పరుగుల ప్రపంచంలో మన పక్కన ఉన్న వారి ఆలోచనలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ వారి ఆలోచనలకు మించి కష్టమర్లను ఆకర్షించేందుకు... వారికి నచ్చిన విధంగా డిజైన్లు అందించాలంటే కత్తిమీద సాములా అనే చెప్పాలి... అయితే అవన్నీ తమకు వెన్నతో పెట్టిన విద్య అంటూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో తమ సత్తా చాటుకుంటున్నారు 'ఎస్‌కేటీ కన్‌స్ట్రక్షన్స్' కంపెనీ... " ఎస్‌కేటీ అంటే ఒక నేమ్ కాదు... ఒక బ్రాండ్... ప్రజల నమ్మకం.. తమను నమ్మి అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్లు కొన్న వారికి భరోసా కల్పిస్తూ తమకంటూ ఒక చెరగని ముద్ర వేసుకుంటున్నారు శివకామేశ్వరి కన్‌స్ట్రక్షన్స్.. మీ నమ్మకమే మా పెట్టుబడి అంటూ వ్యాపార రంగంలో అడుగుపెట్టి అనతి కాలంలోనే అందరి మన్ననలు అందుకొని ఇప్పుడు ఒక మహావృక్షంలా ఎదిగింది ఈ కంపెనీ. ఆయన ఒక్కడే ప్రారంభించిన ఈ కంపెనీ ఇప్పుడు లాభల బాటలో నడుస్తోంది....

**కష్టమర్ల మన్ననలు అందుకుంటున్న 'ఎస్‌కేటీ' - అంచెలంచెలుగా ఎదుగుతున్న 'శివకామేశ్వరి కన్‌స్ట్రక్షన్స్'**

**క్వాలిటీలో తగ్గేదేలే... అంటున్న ఎస్‌కేటీ...**

ఎస్‌కేటీ కన్‌స్ట్రక్షన్స్‌లో క్వాలిటీకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. కస్టమర్ నమ్మకానికి అనుగుణంగా చాలా కాలం వరకు మన్నిక ఉండేలా ధర ఎక్కువైనా కానీ ఎక్కువ లాభాపేక్ష చూసుకోకుండా సరైన ధరలకే అపార్ట్‌మెంట్స్‌ను నిర్మించి సామాన్య, మధ్యతరగతి వారు సైతం కొనుగోలు చేసుకొని తమ సొంతింటి కలను సాకారం చేసుకునేలా ఎస్‌కేటీ కన్‌స్ట్రక్షన్స్ ప్రోత్సహిస్తోంది. ప్రస్తుత పోటీ మార్కెట్‌లో ఎవరూ కూడా సాహసించలేని ధరలను ప్రకటించి కేవలం తమ కష్టానికి ఫలితం మాత్రమే తీసుకుంటూ ప్రజల ఆదరాభిమానాలు అందుకున్నారు. ఎస్‌కేటీని సంప్రదిస్తే మీ సొంతింటి కల సాకారం అవుతుందని వారు నిరూపిస్తున్నారు. అందుకే ప్రస్తుత కన్‌స్ట్రక్షన్ మార్కెట్‌లో ఎంత ఒత్తిడి, పోటీ ఉన్నా కానీ వారు వాటన్నింటిని అవలీలలా దాటుకుంటూ తాము అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తున్నారు.

**- 'దోసపాటి.. కన్‌స్ట్రక్షన్‌లో ఘనాపాటి...'**

ఎస్‌కేటీ కన్‌స్ట్రక్షన్స్ అంటే అందరికీ గుర్తొచ్చేది దోసపాటి వెంకటేశ్వరరావు... విద్యారంగంలో అడుగుపెట్టి అందరి ఆదరాభిమానాలు పొందిన దోసపాటి కుటుంబం ఒప్పుడు కన్‌స్ట్రక్షన్ రంగంలో కూడా సత్తా చాటుకున్నారు. చైర్మన్‌గా ఉన్న బాధ్యతలు నిర్వహిస్తున్న దోసపాటి వెంకటేశ్వరరావుకు చేదోడు వాదోడుగా తన సోదరుడి కమారుడు దోసపాటి కార్తీక్ ఉంటూ పెదనాన్న బాటలో ముందుకు సాగుతున్నారు. నాణ్యత విషయంలో రాజీ పడేదే లేదంటూ చెప్పకనే చెప్తున్నారు. తాము ఇప్పటి వరకు చేపట్టిన కన్‌స్ట్రక్షన్స్ అన్ని తమ పనితనానికి, కష్టానికి నిదర్శనంగా నిలుస్తున్నాయని చెప్తున్నారు. ప్రజల కళ్లల్లో సంతోషం చూస్తే అదే తమకు వచ్చే లాభం అంటూ చెప్తున్నారు.



దోసపాటి కార్తీక్, ఎస్‌కేటీ ఎండీ



# సీతా రామ ప్రాజెక్టును సందర్శించిన కలెక్టర్





**అశ్వాపురం,జూన్28,ప్రభాతవార్త.**

మండలంలోని భీమునిగుండం కొత్తూరు వద్ద నిర్మించిన సీతారామప్రాజెక్టు పంప్‌హౌస్-1ను శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు. ప్రాజెక్టును సందర్శించేందుకు కలెక్టర్ వస్తున్నారన్న విషయం తెలుసుకున్న రైతులు ప్రజాప్రతినిధులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పంప్ హౌస్ వద్ద ఏర్పాటుచేసిన ప్రాజెక్టు నిర్మాణ డిజైన్‌ను పరిశీలించి ప్రాజెక్టు పనితీరును ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ఖమ్మంజిల్లాతో పాటు మహబూబాబాద్ సూర్యాపేట జిల్లాలో 6.70లక్షల ఎకరాలకు గోదావరి జలాలు చేరుతాయని కలెక్టర్‌కు ఇరిగేషన్ శాఖ అధికారులు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్‌ను ఎంపీపీ ముత్తినేని సుజాత శాలువాతో ఘనంగా సన్మానించారు. కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన రైతులు :సీతారామప్రాజెక్టు పంప్‌హౌస్‌కు కూతవేటు దూరంలోవున్న 10వేల ఎకరాలు సాగయ్యే తుమ్మలచెరువును గోదావరి జలాలతో నింపి ఆయకట్టు రైతులు రెండుపంటలు పండించుకునేందుకు సహకరించాలని,ప్రాజెక్టు కాలువలో పశువులు పడి మరణిస్తున్నందున కాలువపక్కన రెయిలింగ్ ఏర్పాటుచేయాలని,బ్లాస్టింగ్ సమయంలో దెబ్బతిన్న ఇండకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని,పంప్‌హౌస్ నిర్మాణపనులు జరిగినపుడు రోడ్డు పూర్తిగా ధ్వంసమైనందున బిటి రోడ్డు మంజూరు చేయాలని రైతులు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మొండికుంట మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి కొల్లు ఉప్పల్‌రెడ్డి శ్రీనివాసరెడ్డి సంపత్‌రెడ్డి అశోక్‌రెడ్డి కృష్ణారెడ్డి రవీందర్‌రెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# తాత్కాలిక ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**- మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్**

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 28 :**



మణుగూరు ఏరియా సింగరేణి హైస్కూలు నందు తాత్కాలిక ప్రాతిపధిక ఉపాధ్యాయులు, అటెండర్లుగా పని చేసేందుకు అర్హత కల్గిన అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. సింగరేణి పాఠశాలలో తెలుగు-1, హిందీ-1 పండిట్, ఇంగ్లీష్-1, సైన్స్-1, సోషల్-2 ఉపాధ్యా యులుగా, అటెండర్లు-3 తాత్కాలిక ఉద్యోగులుగా పనిచేసేం దుకు జూలై 1వ తేదీ సాయంత్రం 4గంటలలోపు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. అనుభవం ఉన్నవారు అర్హత ఉన్న ఉపాధ్యా యులకు రూ.22,750, అటెండర్లకు రూ.15,600ల ఒప్పంద జీతభత్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు పూర్తి వివరాలతో కూడిన ధరఖాస్తులను సింగరేణి స్కూల్ ప్రధానోపాధ్యాయురాలుకు అందజేయాల్సిందిగా ఆయన తెలిపారు.

# జిల్లాలో అన్ని హాస్పిటల్స్ వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్‌కు లోబడి పనిచేయాలి**

**క్యాలిఫైడ్ స్టాఫ్‌ను నియమించుకోవాలి**

**పేషెంట్ రికార్డును ఐదు సంవత్సరాలు భద్రపర్చాలి**

**జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా.బి.మాలతి**

**ఖమ్మం, జూన్ 28, ప్రభాతవార్త:**



ఖమ్మంజిల్లాలో ఉన్న అన్ని హాస్పిటల్స్ విధిగా వెంటనే రిజిస్ట్రేషన్ చేపించుకోవాలని, ప్రతి హాస్పిటల్ తప్పనిసరిగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ నిబంధనలకు లోబడి పనిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.మాలతి ఒక ప్రకటనలో తెలిపారు. హాస్పిటల్‌లో ధరల పట్టికను, సిబ్బంది వివరాలను, సేవల వివరాలు ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని, ఫైర్, బయో మెడికల్ వేస్ట్ సంబంధిత అనుమతులు ఖచ్చితంగా ఉండాలని, రికార్డులు మెయింటెన్ చేయాలని హెచ్చరించారు. సెల్లార్స్ నిబంధనలు అతిక్రమించి ఎలాంటి ల్యాబ్, ఎక్స్‌రేలు నడపరాదని, ఆపరేషన్ థియేటర్లో కల్చర్, సెన్సిటివిటీ, ఫ్యూమిగేషన్ రిజిస్టర్లు మెయింటెన్ చేయాలన్నారు. స్కానింగ్ సెంటర్లు తప్పనిసరిగా అనుమతి తీసుకోని నడపాలని, ఫామ్-ఎఫ్ రిజిస్ట్రేషన్‌ను నిబంధనల ప్రకారం మెయింటైన్ చేయాలని, జిల్లా వైద్యశాఖకు ప్రతినెల తప్పనిసరిగా సబ్మిట్ చేయాలని సూచించారు.లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తీసుకోని క్రిమినల్ చర్యలు తీసుకోవటం జరుగుతుందని, అనుమతులు లేకుండా అబార్షన్స్ చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఐవిఎఫ్ సెంటర్లను తప్పకుండా తనిఖీలు చేయడం జరుగుతుందని, నిబంధనలను పాటించని వారి రిజిస్ట్రేషన్ క్యాన్సిల్ చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ప్రతి ఆసుపత్రిలో తప్పనిసరిగా క్యాలిఫైడ్ స్టాఫ్‌ను నియమించుకోవాలని, ప్రతి పేషెంట్ సంబంధిత రికార్డును ఐదు సంవత్సరాలు భద్రపర్చాలన్నారు. ప్రతి పేషెంట్ ఫైనల్ బిల్స్‌ను హాస్పిటల్లో అడ్మిషన్ నుంచి డిశ్చార్జ్ వరకు ఐదు సంవత్సరాలు కంప్యూటర్లలో భద్రపర్చాలని డాక్టర్ బి.మాలతి తెలిపారు.

# ఎన్నాళ్లీ ఇబ్బందులు

**ట్రైన్ కింద దూరి స్కూల్ కి వెళ్తున్న విద్యార్థులు**

**రైల్వే అధికారుల నిర్లక్ష్యం తో తీవ్ర ఇబ్బందులు**

**గంటల తరబడి గూడ్స్ రైళ్లు నిలుపుతున్నారంటూ ఆవేదన**

**ప్రయాణికులకు ఆటంకంగా మారిన రైల్వే గేటు**

**రైల్వే ఉన్న తాధికారులు స్పందించాలంటూ గ్రామస్తులు విజ్ఞప్తి**





**చింతకాని, జూన్ 28,, ప్రభాతవార్త**

ప్రతిరోజు ఖమ్మం పట్టణానికి వెళ్లి అనేక పనులు చేసుకుంటూ జీవనాధారం సాగించే చింతకాని మండల ప్రజలకు, స్కూల్ పిల్లలకు రామకృష్ణాపురం దగ్గరలో ఉన్న రైల్వే గేటు తీవ్ర అంతరాయంగా మారింది.... గత సంవత్సర కాలం నుండి రైల్వే పనులు చేస్తూ ఉన్న విషయం అందరికి తెలిసిందే ఇది అదునుగా తీసుకొని రైల్వే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పరిస్థితి రామకృష్ణాపురం గేట్ సమీపంలో కనపడుతుంది గూడ్స్ రైలు వచ్చి గేట్లు కు అడ్డంగా నిలుపుదల చేస్తున్నారని ప్రయాణికులు మండి పడుతున్నారు సుమారు మూడు గంటల సమయం గడిచిన గేట్లో ఉన్న అధికారులు కానీ పై అధికారులు కానీ స్పందించకపోవడం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇది ఇలా ఉండగా ఒక్కసారి గేటు వేస్తే గేటు తీయాలి అంటే సుమారు రెండు గంటలు నుంచి మూడు గంటల సమయం వరకు కూడా గేటు తీయకపోవడం ప్రయాణకులకు స్కూల్ పిల్లలకు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రయాణికులు ఆవేదన చెందుతున్నారు. ఇంత జరుగుతున్న రైల్వే అధికారులు మాత్రం స్పందించకపోవడం ప్రతినిత్యం రామకృష్ణ పురం నుంచి ఖమ్మం పట్టణానికి వెళ్లే ప్రయాణికులు స్కూల్ పిల్లలు ఇలా అనేకమంది నానా అవస్థలు పడాల్సిన దౌర్భాగ్యమైన పరిస్థితి దాపురిస్తుందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు రైల్వే అధికారులు మాత్రం స్టేషన్లో ఉండి కూడా పై అధికారులకు కనీసం సమాచారం తెలుసుకోకుండా నిమ్మక నిరీక్షణ వ్యవహరిస్తున్నారని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా రైల్వే ఉన్నత అధికారులు స్పందించి రామకృష్ణాపురం సమీపంలో ఉన్న రైల్వే గేటు లో అడ్డంగా ఉన్న గూడ్స్ రైలు అడ్డు తొలగించేలా చేయాలని వారు కోరుతున్నారు. రైల్వే పై అధికారులు ఎవరూ స్పందించట్లేదు పి సురేష్, ఎస్. ఎస్. రామకృష్ణాపురం సమీపంలో ఉన్న గేట్లో గూడ్స్ రైలు అడ్డంగా నిలిచి ఉన్నదని రైల్వే పై అధికారులకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చిన కూడా పై అధికారులు ఎవరు స్పందించడం లేదని స్టేషన్ మాస్టర్ పి. సురేష్, ఎస్. ఎస్. తెలిపారు. రైల్వే ట్రాక్ పనులు జరుగుతూ ఉండటంతో ఇలాంటి సమస్యలు వస్తున్నాయని పై నుండి సిగ్నల్స్ వచ్చే వరకు లైన్ క్లియర్ ఇచ్చే వరకు మనం చేసేది ఏమీ లేదని తెలిపారు.




## నూతన క్రేన్‌ను ప్రారంభించిన జీఎం దుర్గం రామచందర్

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 28 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా వర్క్‌షాప్‌లో నూతన క్రేన్‌ను ఏరియా జీఎం దుర్గం రామచందర్ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రూ.16.5లక్షల వ్యయంతో 10టన్నుల కెపాసిటీ గల ఈవోటీ క్రేన్‌ను కొనుగోలుచేయడం జరిగిందన్నారు. ఏరియా వర్క్‌షాప్ అవసరాల నిమిత్తం క్రేన్ సౌకర్యాన్ని కల్పించేందుకు నూతన క్రేన్‌ను తీసుకురావడం జరిగిందన్నారు. బ్రేక్‌డౌన్‌కు అస్కారం లేకుండా మేంటెనెన్స్ చేయడం ద్వారా తక్కువ సమయంలో ఎక్కువపని జరిగేలా కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు డి.వెంకటేశ్వర్లు, నర్సిరెడ్డి, ఎస్.రమేష్, శోభన్‌బాబు, మధుసూదన్, ఏరియా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వి.కృష్ణంరాజు, మేకల ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పదవీవిరమణ సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 28 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలో డిప్యూటీ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కంచర్ల శైలజ శుక్రవారం పదవీవిరమణ చేస్తున్న సందర్భంగా ఏరియా జీఎం ఆధ్వర్యంలో అధికారులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఏరియా జీఎం దుర్గం రామచందర్ మాట్లాడుతూ.. సింగరేణిలో సుదీర్ఘంగా 44సంవత్సరాల పాటు కంచర్ల శైలజ విధులు నిర్వహించారని, ఆమె శేషజీవితం సుఖమయం కావాలని ఆయన ఆకాంక్షించారు. తొలుత పూలమాలలు, శాలువాలతో ఆమె ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు డి.వెంకటేశ్వర్లు, వెంకటరమణ, ఎస్.రమేష్, కె.వెంకట్రావు, అనురాధ, సింగు శ్రీనివాస్, రిటైర్డ్ డీజీఎం(పర్సనల్) రేవు సీతారాం, పీప రాంబాబు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వి.కృష్ణంరాజు, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గుణ గార్మెంట్స్ ప్రారంభోత్సవం

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 28 :

మణుగూరు మండలం కూనవరం గ్రామంలో గుణ గార్మెంట్స్ మాన్‌ఫాక్చరర్ అండ్ సప్లైయర్స్ ఆఫ్ స్కూల్ యూనిఫాం ఇండస్ట్రీని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించినట్లు శుక్రవారం గుణ గార్మెంట్స్ యజమాని బుద్దరాజు నవీన్‌బాబు తెలిపారు. మహిళలకు ఉపాధి కల్పించేందుకు, ఏజెన్సీ ప్రాంతంలో గార్మెంట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.



## కన్వేయన్స్ వాహన డ్రైవర్లకు వేతనాలు ఇప్పించాలి

### - మణుగూరు ఏరియా జీఎంకు

### అఖిలపక్ష కార్మికసంఘాల వినతి

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 28 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ప్రైవేటు కన్వేయన్స్ వాహన డ్రైవర్లకు క్రమం తప్పకుండా వేతనాలు ఇప్పించాలని కోరుతూ ఏరియా అఖిలపక్ష కార్మికసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఏరియా జీఎం దుర్గం రామచందర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం అఖిలపక్ష కార్మికసంఘాల నాయకులు మాట్లాడుతూ.. డ్రైవర్లకు తక్షణమే వేతనాలు చెల్లించాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు వి.కృష్ణంరాజు, గట్టయ్య, షాబుద్దీన్, మేకల ఈశ్వర్, సురేందర్, ఇమాముద్దీన్, వెంకటరత్నం, నవీన్, నాసర్‌పాషా, మంగీలాల్, శివరామకృష్ణ, ప్రైవేటు వాహన డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## కలిసికట్టుగా సంస్థ పురోభివృద్ధికి పాటుపడాలి

### - మణుగూరు ఆర్టీసీ డిపోను సందర్శించిన ఆర్ఎం సరీరామ్

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 28 :



అందరం కలిసికట్టుగా పనిచేస్తూ సంస్థ పురోభివృద్ధికి పాటుపడాలని ఆర్టీసీ ఖమ్మం రీజనల్ మేనేజర్ ఎ.సరీరామ్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఆర్టీసీ డిపోను సందర్శించి పరిశీలించారు. అన్నివిభాగాలను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతిఒక్కరు బాధ్యతాయుతంగా పనిచేయాలని, సంస్థ అభివృద్ధికి కృషిచేయాలన్నారు. తొలుత డిపో ఆవరణంలో ఆయన మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిపోమేనేజర్ టి.స్వామి, సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జీలుగు సాగుతో వరిలో అధిక దిగుబడి

### ఏఈఓ లక్ష్మణ్‌రావు

పినపాక, జూన్ 28, ప్రభాతవార్త



వర్షాకాలంలో వరి పంట దిగుబడి పెరగాలంటే ముందస్తుగా దుక్కిలో జీలుగు పంటను వేయాలని, వ్యవసాయ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణ్‌రావు రైతులకు సూచించారు. ఈ సందర్భంగా ఇ.బయ్యారం పంచాయతీ పరిధిలో గల జీలుగు సాగు చేస్తున్న రైతుల పంట పొలాలను ఆయన శుక్రవారం పరిశీలించారు. వరిలో దిగుబడి పెంచుకునే సందర్భంలో పొలంలో బలం చేకూర్చే జీలుగు విత్తనాలను చల్లుకుని మొక్కలు ముదిరిన తర్వాత దమ్ము చేసుకుని నాటుకు ముందు మురగబెట్టినట్లయితే వేసి పంటలకు బలం ఉంటుందని తెలిపారు అదేవిధంగా రైతులు వ్యవసాయ అధికారులను కలిసి వారి సర్వే నెంబర్‌పై వారు పండించే పంట నమోదు చేసుకోవాలన్నారు. జీలుగు సాగుతో భూమిలో నత్రజని శాతం పెరిగి రైతులు పండించే పంట నాణ్యంగా పెరుగుతుందన్నారు. ముక్కు బాల సుబ్బారెడ్డి, యాగంటి అంకిరెడ్డి, ముక్కు శివాజీ రెడ్డి, బట్ట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎంప్లాయీస్ వర్కర్స్ నూతన కమిటీ ఎన్నిక

అశ్వాపురం,జూన్28,ప్రభాతవార్త.

మండల పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా వేల్పుల మల్లికార్జున్ అధ్యక్షుడిగా యెడెల్లి శ్రీను వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తిప్పారెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రధాన కార్యదర్శిగా రాంబాబు ఉపాధ్యక్షులుగా దొడ్డ వెంకటేశ్వర్లు సున్నం రవి సహాయ కార్యదర్శులుగా రవి చంద్రశేఖర్ జలెందర్ ఆర్గనైజర్‌గా గొడ్ల రమణ కోశాధికారిగా ఐ రాజు మరో 20మంది కార్యవర్గసభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## సికెల్ సెల్ ఎనిమియాలపై అవగాహన ఉండాలి

### తహసీల్దార్ సూర్య నారాయణ

పినపాక, జూన్ 28, ప్రభాతవార్త



సికెల్ సెల్ ఎనీమియా వ్యాధి పట్ల గ్రామాల్లో అవగాహన కల్పించడంతో వ్యాధిని అరికట్టవచ్చని జానంపేట పంచాయతీ ప్రత్యేకాధికారి, తహసీల్దార్ సూర్యనారాయణ అన్నారు. జానంపేట పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సికెల్ సెల్ ఎనీమియా వ్యాధి అవగాహన కార్యక్రమానికి పంచాయతీ అధికారి, స్థానిక తహసీల్దార్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 6 సంవత్సరాల వయస్సు నుంచి 20 ఏండ్ల యుక్త వయస్సు కలిగిన వారిలో వచ్చే సికెల్ సెల్ ఎనీమియా వ్యాధి జన్యుపరమైన రక్తహీనత కారణంగా వస్తుందన్నారు. గ్రామాల్లో వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ వ్యాధి నిర్మూలనకు అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జి.నాగిని, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

### ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్‌కు వినతి

ఖమ్మం ప్రభాతవార్త:

జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ సూపరిండెంట్‌కు శుక్రవారం సిఐటియు ఐఎఫ్‌టియు నేతలు వినతి అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణువర్ధన్, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి జి.రామయ్యలు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు గత నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని వారు తెలిపారు. ఫలితంగా కార్మికులు వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారు పేర్కొన్నారు. చాలీ చాలనీ వేతనాలతో పనిచేస్తున్న కార్మికులకు జీతాలు వస్తేనే వాళ్ల కుటుంబాలు గడవని పరిస్థితులు ఉన్నాయన్నారు. ఇంటి అద్దెలు చెల్లించలేక ఇంటి యజమానులు కార్మికుల్నిఖాళీ చేయమని తిడుతున్నారన్నారు. పెరిగినధరలతో కార్మికుల కుటుంబాలు గడవడం తీవ్ర ఇబ్బందులుగా ఉందన్నారు. సెలవులు పెట్టుకొని రోజువారి కూలీ పనులకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని జీతాలు ఇవ్వమని కాంట్రాక్టర్‌ని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. జీతాలు ఇవ్వని కాంట్రాక్టర్‌పై చర్యలు వెంటనే తీసుకోవాలని లేని యెడల జులై 7నుండి విధులు బహిష్కరించి ఆందోళన చేస్తామని తెలియజేస్తూ సూపరిండెంట్‌కి ఇతర జిల్లా అధికారులకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వెంకటరమణ, అంబేద్కర్, అంజలి, సీతారాములు, మరియమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.



# జాబ్ క్యాలెండర్ ప్రకటించండి

### - జాబ్‌మేళాలు ఎవరినీ మోసం చేయడానికి- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

*కొత్తగూడెం, జూన్ 28 - ప్రభాతవార్త:* కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పి జాబ్ మేళాలు అంటూ నిరుద్యోగులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ విమర్శించారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన బీఎస్పీ యువజన విభాగం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎన్నికలకు ముందు హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించిన యూత్ డిక్లరేషన్ సభలో నాటి పీసీసీ అధ్యక్షుడు, నేటి సీఎం రేవంత్‌రెడ్డి



రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రతీ సంవత్సరం జూన్2వ తేదీ కల్లా ఖాళీ ఉద్యోగాల జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి సెప్టెంబర్ 17వ తేదీలోపు నియామకాలు పూర్తి చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రతీ సంవత్సరం జూన్ 2వ తేదీ కల్లా ఖాళీ ఉద్యోగాల జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి సెప్టెంబర్ 17వ తేదీలోపు నియామకాలు పూర్తి చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం 2 లక్షల ఉద్యోగాలతో పాటు ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చి 6 నెలలు గడిచినా జాబ్ క్యాలెండర్ ప్రకటించకుండా, ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో సాయి, గుడివాడ రాజేందర్, వంగా రవిశంకర్, సందేలా సందీప్, రోహిత్ పాల్గొన్నారు.

# వివిధ సంఘాల నుంచి బీఎంఎస్‌లో చేరికలు

*కొత్తగూడెం, జూన్ 28 - ప్రభాతవార్త:* సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ బీఎంఎస్‌లో పలు కార్మిక సంఘాల నుంచి నాయకులు చేరారు. బొగ్గు బ్లాక్‌ల వేలంపై రాజకీయం చేస్తున్నారని, సింగరేణి సంస్థ మనుగడకే ప్రమాదం వాటిల్లనుందని, చట్టబద్ధమైన బొగ్గు గనుల వేలంలో సింగరేణి పాల్గొనాలని, రాజకీయ లబ్ధి కోసం సింగరేణి మనుగడను తాకట్టుపెట్టవద్దని, యువ కార్మికుల భవిష్యత్తుతో ఆటలు వద్దని మాధవ్‌నాయక్ అన్నారు. బీఎంఎస్ భవన్‌లో కార్పోరేట్ ఉపాధనయక్షుడు జీవీ కృష్ణారెడ్డి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. జేబీసీసీఐ మెంబర్, ఏబీకేఎంఎస్ కార్యదర్శి మాధవ్‌నాయక్, ఎస్‌సీఎంకేఎస్ ప్రధాన కార్యదర్శి పవన్‌కుమార్‌లు పాల్గొని యూనియన్‌లో చేరిన వారికి కండువాలు కప్పి



సాదరంగా ఆహ్వానించారు. వివిధ డిపార్ట్‌మెంట్‌లలో పనిచేస్తున్న ఉద్యోగులు శివకుమార్, శ్రావణనకుమార్, రవికుమార్, రాజేష్, గణపతిలను వారు సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వెంకటరెడినడ, శ్రీనివాస్, ఊట్ల గణేష్, మొగిలిపాక రవి, నాగప్రసాద్, రాంసింగ్, నాగేశ్వరరావు, నిర్మల, మోహన్‌రావు, తారాచంద్, ఠాకూర్, సాంబమూర్తి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి వ్యవసాయ సంఘాల్లో ప్రత్యేక సభలు

*కొత్తగూడెం కలెక్టరేట్, జూన్28 - ప్రభాతవార్త:* ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో ప్రత్యేక మహాజన సభలను నిర్వహిస్తున్నట్లు జిల్లా సహకార అధికారి సయ్యద్ ఖుర్షీద్ తెలిపారు. ఈనెల 29 నుంచి జూలై 4వరకు నిర్వహించే ఈ సమావేశాల్లో రైతు భరోసా పథకం అమలులో తీసుకోవాల్సిన చర్యలపై రైతుల నుంచి సూచనలు, సలహాలను స్వీకరిస్తామన్నారు. రాష్ట్ర సహకార సంఘాల డైరెక్టర్ - రిజిస్ట్రార్ సూచనల మేరకు సహకార, వ్యవసాయశాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సమావేశాల్లో జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు పాల్గొంటారని తెలిపారు.

## పదవీ విరమణ ఉద్యోగులకు సన్మానం



*కొత్తగూడెం, జూన్ 28 - ప్రభాతవార్త:* సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలో ఆఫీస్ డిప్యూటీ సూపరిటెండెంట్‌గా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన కంచర్ల శైలజ దంపతులను ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో ప్రశంసించారు. శుక్రవారం నాడు జీఎం కార్యాలయంలో జరిగిన ప.దవీ విరమణ సన్మాన కార్యక్రమంలో అన్ని కార్మిక సంఘాల నాయకులు శాలువ, పుష్పగుచ్ఛం, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. సింగరేణి ఉద్యోగినిగా తమ బాధ్యతలను పూర్తిస్థాయిలో నెరవేరుస్తూనే సామాజిక కార్యక్రమాల్లోతమవంతు సహకారాన్ని అందించారన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణంరాజు, సురేందర్, వెంకటరత్నం పాల్గొన్నారు.

## స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంహెచ్‌వో



*కొత్తగూడెం, జూన్ 28 - ప్రభాతవార్త:* డీఎంహెచ్‌వో భాస్కర్‌నాయక్ ఆదేశాల మేరకు డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సుకృత ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని స్కానింగ్ సెంటర్లు, క్లీనిక్‌లను తనిఖీ చేశారు. ప్రతీ ఒక్క హాస్పిటల్ లాబ్, క్లీనిక్, ఫిజియోథెరపీ, ఆయుష్, సిద్ధ, యునాని, ప్రతీ ఒక్కరు క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్టు ప్రకారం రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అన్నారు.



లేని పక్షంలో చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోబడ తాయని అన్నారు. ఎంఎన్‌హెచ్ పీవో డాక్టర్ చైతన్య మాట్లాడుతూ... జిల్లాలో సిజరిన్ సెక్షన్ రేటు తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో ఎండీ ఫైయాజ్ మొహిద్దీన్, హెచ్‌ఈ విజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## జూలై1న కొత్తగూడెంలో మెగా జాబ్‌మేళా

*కొత్తగూడెం కలెక్టరేట్, జూన్28 - ప్రభాతవార్త:* మెగా జాబ్‌మేళాను జూలై1న కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ తెలిపారు. 18 నుంచి 35సంవత్సరాల వయస్సు ను కలిగి కనీసస్థాయి నుంచి పోస్టుగ్రాడ్యుయేషన్ వరకు విద్యార్హత లు కలిగినవారు జాబ్‌మేళాలో పాల్గొనవచ్చన్నారు. ఈనెల 29న జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు ప్రకటించినప్పటికి అనివార్య కారణాలతో జూలై1న నిర్వహిస్తున్నామన్నారు. అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించాలన్నారు. ఆసక్తిని కలిగినవారు బయోడేటాలతో జాబ్‌మేళాలో పాల్గొనవచ్చన్నారు.

## అంతర్గత ఈపీ అపరేటర్ ట్రైనీ పోస్టుల పెరుగుదల



*కొత్తగూడెం సింగరేణి, జూన్28 - ప్రభాతవార్త:* అంతర్గత ఉద్యోగులతో భర్తీ చేస్తున్న ఈపీ ఆపరేటర్ ట్రైనీ (కేటగిరి-5) పోస్టులను 60 నుంచి 100కు పెంచుతున్నట్లు సింగరేణి జీఎం పర్సనల్, వెల్ఫేర్ బీఆర్.దీక్షితులు తెలిపారు. మణుగూరు ఏరియాలో ఈపీ ఆపరేటర్ ట్రైనీ పోస్టుల భర్తీకి ఇచ్చిన నోటిఫికేషన్‌లో పోస్టులు పెరుగుతున్నాయన్నారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 18 నుంచి 21 వరకు డ్రైవింగ్ సామర్థ్య (ప్రోఫిషియన్సీ) పరీక్షలను నిర్వహించామన్నారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన 828 మంది అభ్యర్థులకు ఈనెల 30న కొత్తగూడెంలోని సింగరేణి మహిళా డిగ్రీ కళాశాలలో రాత పరీక్షను నిర్వహించి, అదే రోజున ఎంపికయిన అభ్యర్థుల వివరాలను ప్రకటిస్తామన్నారు. అభ్యర్థుల మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్లను అనుసరించి ఎంపిక చేస్తామన్నారు.

## సీఎంపీఎఫ్ క్లయింలను సత్వరమే పూర్తి చేయాలి: జీఎం దీక్షితులు

*కొత్తగూడెం సింగరేణి, జూన్28 - ప్రభాతవార్త:* సంస్థలో ఉద్యోగ వివరమణ చేసిన వారి సీఎంపీఎఫ్ క్లయిమ్‌లను సీ



- కేర్ పోర్టల్ ద్వారా సత్వరమే పూర్తి చేయాలని సింగరేణి జీఎం పర్సనల్, వెల్ఫేర్ బీఆర్ దీక్షితులు అన్నారు. శుక్రవారం కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయం నుంచి అన్ని ఏరియాల పర్సనల్ డిపార్టుమెంట్ అధికారులతో వీడియో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జీఎం మాట్లాడుతు సింగరేణి వ్యాప్తంగా ఉన్న కాంట్రాక్టు కార్మికులకు ఆరోగ్య సంరక్షణకు ఆరోగ్య పరీక్షలను నిర్వహించడానికి ప్రణాళికలను రూపోందిస్తున్నామన్నారు. ఉద్యోగులు వారి కుటుంబస భ్యులు (డిపెండెంట్ల) ఫోటోలను హెచ్ఎంఎస్, డీఎంఎస్ పోర్టల్‌లో నమోదు, ఉద్యోగుల వసతిగృహాల వివరాలను 'క్వార్టర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్' లో నమోదును వేగవంతం చేయాలన్నారు. కన్వేయన్స్ వాహన యజమానులు, డ్రైవర్ల సీఎంపీఎఫ్ రికవరి, భూగర్భ గనుల నుంచి ఉపరితల గనులకు మారడానికి ఓవర్‌మ్యాన్ అభ్యర్థుల దరఖాస్తుల ప్రక్రియ, జనరల్ మజ్దూర్ (సర్ఫేస్) అభ్యర్థులను ఇల్లెందు ఏరియాకు వెళ్లడానికి చేసుకున్న దరఖాస్తులపై ఏరియాల వారిగా సమీక్ష చేశారు. ఈ సమావేశంలో డీజీఎంలు (పర్సనల్) విలాస్ శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, అజయ్‌కుమార్, వైవీఎల్ వరప్రసాద్, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ, డీవై పీఎంలు అనిల్, ప్రవీణ్, శివకుమార్, జీకే.కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సికిల్ సెల్ ఎనీమియాపై అవగాహన ర్యాలీ



*చుంచుపల్లి, జూన్ 28 - ప్రభాతవార్త:*
రక్తహీనతపై అప్రమత్తంగా ఉండాలి... నేషనల్ సికిల్ సెల్ ఎనీమియా ఎలిమినేషన్ మిషన్ వ్యాధిపై గ్రామస్తులకు విద్యార్థులకు అవగాహన సదస్సును మండల తహసీల్దార్ కృష్ణ నిర్వహించారు. మండల



కేంద్రంలోని విద్యానగర్ కాలనీ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నేషనల్ సికిల్ సెల్ ఎనీమియా ఎలిమినేషన్ అవగాహన ర్యాలీ జరిగింది. తహసీల్దార్ మాట్లాడుతూ... రక్తహీనతపై అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ వ్యాధి అనేది హిమోగ్లోబిన్ ప్రభావితం చేసే రుగ్మతల సమూహం అని, హిమోగ్లోబిన్ శరీరంలో వివిధ రకాల కణాలకు ఆక్సీజన్ అందించడంలో బాధనయత వహిస్తుందని వివరించారు. విద్యార్థులు తప్పకుండా వలవర్ధకమైన ఆహారంతో పాటుగా రాగి జావా లాంటి బలవర్ధమైన ఆహారం తీసుకోవాలని అన్నారు. అనంతరం ప్రధాన రహదారిపై ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో గుంటి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి సంజీవరెడ్డి, గ్రామ పెద్దలు వాసిరెడ్డి మురళి, మెడికల్, సఖి సెంటర్, డాక్టర్ పద్మకుమార్, ఏఎన్ఎం వినోద బాయ్, భాగ్యలక్ష్మీ, ఆశాలు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన





*పాల్వంచ రూరల్, జూన్ 28 - ప్రభాతవార్త:*
మండలంలోని జగన్నాథపురం - కేశవాపురం గ్రామంలో వెలిసిన కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి గుడిలో ఈవో రజినీకుమారి ఆదేశాల మేరకు శుక్రవారం అమ్మవారికి సువర్ణ పుష్పార్చన చేశారు. వైభవంగా అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదిన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ



*కామేపల్లి, జూన్ 28 ప్రభాతవార్త:*
కామేపల్లి తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం కళ్యాణ లక్ష్మీ లబ్ధిదారులకు ఏడు చెక్కులను అందజేశారు.ఎంపీపీ బానోత్ సునీత రాందాస్ నాయక్,తహశీల్దార్ సిహెచ్ సుధాకర్‌లు అధికారులు,ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు.ముచ్చర్ల, మద్దులపల్లి ,కామేపల్లి,జాస్తిపల్లి,ఊట్కూరు,కొమ్మినేపల్లి గ్రామాలకు చెందిన చెందిన లబ్ధిదారులకు ఈ చెక్కులను అందించారు.రూ.100116 విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, మల్లెంపాటి నరసింహారావు,కామేపల్లి సొసైటీ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నరసింహా రెడ్డి, మండల వర్కింగ్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ధనియాకుల హనుమంతరావు పాల్గొన్నారు.

## డ్రైనేజీ నిర్మాణానికి కొలతల గుర్తింపు



*చంద్రుగొండ, జూన్ 28 - ప్రభాతవార్త:*
మండలంలోని ప్రధాన సెంటర్ నుంచి పోకలగూడెం వరకు మురుగుకాలువలు నిర్మించేందుకు ఆర్అండ్‌బీ ఏఈ లఖన్ నాయక్ శుక్రవారం కొలతలు గుర్తింపు పెట్టారు. చంద్రుగొండ నుంచి లంకలవాగు వరకు 1200 మీటర్లు , రావి చెట్టు నుంచి బెండాలపాడు వెళ్లేనటుల రహదారి 300 మీటర్లు మురుగు కాలువలు నిర్మించేందుకు రూ.3.12 కోట్లు మంజూరయ్యాయి. రహదారి మధ్య నుంచి ఇరువైపులా 50 అడుగులు కొలతలు గుర్తించిన ఏఈ లఖన్ నాయక్ మార్కింగ్ పెట్టారు. జూలై ఒకటో తేదీన మురుగు కాలువల నిర్మాణ పనులకు స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో శంకుస్థాన కార్యక్రమం చేపట్టనున్నట్లు మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు. రహదారి మధ్య నుంచి ఇరువైపులా 50 అడుగులు గుర్తించి డ్రైనేజీ కాలువలు నిర్మిస్తే చాలా మంది తమ ఇళ్లు దెబ్బతింటాయని స్థానికులు చెప్తున్నారు.

## రైతు కుటుంబానికి రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా



*చంద్రుగొండ, జూన్ 28 - ప్రభాతవార్త:*
విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన కుకనల శ్రీనివాసరావు కుటుంబానికి ట్రాన్స్‌కో అసిస్టెంట్ డీఈ ఎండీ యాసిన్ రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెక్కును బాధిత కుటుంబానికి శుక్రవారం అందించారు. త్రీ ఫేస్ విద్యుత్ సరఫరా ఉన్నప్పుడు మోటార్ల వద్ద రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ ఏడాది శ్రీనివాసరావు ప్రమాదశాత్తు విద్యుత్ తీగలకు తగిలి చనిపోయిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఏఈ నర్సింహారావు, సిబ్బంది నరుకుళ్ల సతీష్, బాబా, చారీ పాల్గొన్నారు.

## మహోన్నత వ్యక్తి పీవీ: కొత్వాల



*పాల్వంచ, జూన్ 28 - ప్రభాతవార్త:*
భారతదేశ ఖ్యాతిని ప్రపంచదేశాల్లో సైతం చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి పీవీ అని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. భారతమాజీ ప్రధాని, బహుభాషా కోవిదుడు భారతరత్న పీవీ నరసింహారావు 103వ జయంతి సందర్భంగా శుక్రవారం పాల్వంచలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జయంతి నిర్వహించారు. భారత ప్రధానిగా ఉన్నప్పుడు పీవీ ఆర్థిక సంస్కరణలతో దేశ ప్రగతిని మలుపుతిప్పారన్నారు. ఆర్థిక సంస్కరణలకు ఊతమిచిన భారతదేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన దార్శనీయుడు పీవీ అని అన్నారు. ఈ కార్యక్రమంలోయర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, సాదం రామకృష్ణ, యర్రంశెట్టి మధు, వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారీ, ముత్యాల హన్మంతరావు, నాయుడు, శనగ రాంచందర్‌రావు, బాదర్ల జోషి, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, బాషా, అజ్మీరా రమేష్, గంధం నర్సింహారావులు పాల్గొన్నారు.


## ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

*కామేపల్లి, జూన్ 28 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో రామాలయం, బొడ్రాయి,ముత్యాలమ్మ తల్లి విగ్రహాలను ప్రతిష్టించి సంవత్సరం పూర్తి కావడంతో శుక్రవారం మహిళలు భారీ ఎత్తున ఊరేగింపుగా బయలుదేరి బోనాలు చెల్లించారు.గ్రామానికి చెందిన ఆడపడుచులను పిలిపించి ప్రతి ఇంటి నుండి వారితో బోనాలు ఎత్తించినృత్యాలు చేస్తూ మేళ తాళాలతో ఊరేగింపు నిర్వహించారు.బ్రాహ్మణులు తమ వేదమంత్రాల నడుమ రామాలయం, ముత్యాలమ్మ తల్లి గుడి, బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు చేశారు.గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయానికి రూ.10 వేలు ఆర్థికసాయం



*లక్ష్మీదేవిపల్లి, జూన్ 28 - ప్రభాతవార్త:*
సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ చిన్నకుమారుడు కొల్లు సంతోష్, నాగమణిల ముద్దుల తనయుడు కొల్లు లోహితాక్ష్ పుట్టినరోజు సందర్భంగా పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధి కోసం తనవంతుగా రూ.10 వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో కొల్లు సంపత్ కుమార్, పావని, పవిత్ర, యశిక, వరసురజ్, కియాన్స్ పాల్గొన్నారు.

## నేడు సహకార సంఘం సమావేశం

*చంద్రుగొండ, జూన్ 28 - ప్రభాతవార్త:*
మండలంలోని గానుగపాడు గ్రామంలో గల సహకార పరపతి సంఘం సమావేశం శనివారం ఏర్పాటు చేసినట్లు సొసైటీ సీఈవో లంకా నర్సింహారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో రైతుబంధు పథకాలపై రైతుల సలహాలు, సూచనలు తీసుకుంటామన్నారు. చైర్మన్ చెవుల చందర్‌రావు అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో డైరెక్టర్లు విధిగా పాల్గొనాలని ఆయన కోరారు.

## కళలను, కళాకారులను ప్రోత్సహించడం అందరి బాధ్యత: కొత్వాల



*పాల్వంచ, జూన్ 28 - ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్రంలో కళలను, కళాకారులను ప్రోత్సహించడం అందరి బాధ్యత అని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పాకలపాటి కృష్ణయ్య సాంస్కృతిక కళాపీఠం ఆధ్వర్యంలో మూడు రోజులు జాతీయ స్థాయి నాటకోత్సవాలు నిర్వహించనున్నారు. అందులో భాగంగా స్థానిక కేటీపీఎస్ సీతారామ కల్యాణ మంటపంలో శుక్రవారం మొదటిరోజు ఉత్సవాలను కొత్వాల జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. సమాజంలో అందరూ టీవీలపై మోజు చూపుతున్నారని, నాటకరంగం నిర్వీర్యమైందని అన్నారు. కొంతమంది కళాకారులు తమకున్న నైపుణ్యాన్ని చంపుకోలేక నాటకరంగాన్ని ప్రోత్సహిస్తున్నారని, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి కళాకారులను ప్రోత్సహించేందుకు తగిన చర్యలు చేపట్టనున్నారని కొత్వాల తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కొండం వెంకన్న గౌడ్, పాకలపాటి రోశయ్య చౌదరి, ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి, జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, సాదం రామకృష్ణ, కాపర్తి వెంకటాచారీ, ముత్యాల హనుమంతరావు, ఎన్‌పీ నాయుడు, బాదర్ల జోషి, వై.వెంకటేశ్వర్లు, యర్రంశెట్టి మధు, గంధం నర్సింహారావు, పులి సత్యనారాయణ, శ్రీపాద సత్యనారాయణ, మస్నా శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

# పండిట్స్, పీఈటీ పోస్టులను అఫ్ గ్రేడ్ చేస్తూ పదోన్నతి కల్పించాలి



*కారేపల్లి, జూన్ 28, ప్రభాతవార్త :*

గిరిజన సంక్షేమ శాఖలో పండిట్స్, పీఈటీ పోస్టులను అప్ గ్రేడ్ చేస్తూ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్. నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. రేలకాయలపల్లిలో కే. కృష్ణారావు అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశంలో డిఎస్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖలోని పండిట్స్, పీఈటి పోస్టులను వెంటనే అప్గ్రేడ్ చేస్తూ గిరిజన ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ శాఖలో ఒక్క పండిట్స్ పిఈటి పోస్టులు అప్గ్రేడ్ కాకపోవటం వల్ల గిరిజన ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మోడీఫైడ్ సర్వీస్ రూల్స్ జీవో ఎంఎస్ నెంబర్ 16 దస్త్రం కి మోక్షం కలిగినా, నేటికీ గిరిజన ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల మార్గదర్శకాలు విడుదల కాలేదన్నారు. కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలు ప్రారంభించి 12 సంవత్సరాలు గడుస్తున్నా ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేయకుండా సిఆర్ టి ల శ్రమ దోపిడీతో కాలయాపన చేస్తూ వారి సర్వీసునూ క్రమబద్ధీకరించకుండా, గిరిజన విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్నారని ఆరోపించారు. గిరిజన సంక్షేమ శాఖ ట్రైబల్ కమీషనర్ ను మరియు డైరెక్టర్లను నియమించకపోవడం సంక్షేమ శాఖ పట్ల వారికున్న చిత్తశుద్ధి ఏ పాటిదో అర్థమవుతుందన్నారు. పండిట్ పీఆటి పోస్టులను అప్గ్రేడ్ చేస్తూ పదోన్నతులు కల్పించాలని, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలకు ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, ఓపిఎస్ విధానాన్ని తీసుకురావాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన నాలుగు పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు నాగలక్ష్మి, సూర్య, ఎం నాగేశ్వరరావు, గంగాధర్, రామారావు, పద్మ, దేవ్ సింగ్, రాంబాబు, సక్రాం, వీరన్న పాల్గొన్నారు.

## విద్యార్థిని కొట్టిన సంఘటనపై విచారణ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని చింతగుప్ప ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతి చదువుతున్న తుర్రం అభిషేక్ అనే విద్యార్థిపై ఉపాధ్యాయుడు రాజు గురువారం కొట్టాడని విద్యార్థి తల్లిదండ్రులు దుమ్ముగూడెం విద్యావనరుల కేంద్రంలో ఫిర్యాదు చేశారు. దీంతో దుమ్ముగూడెం జడ్పీహెచ్ఎస్ పాఠశాల హెచ్.ఎం రామారావు, పర్ణశాల ఉపాధ్యాయుడు ఏ.జే.ప్రభాకర్లు శుక్రవారం చింతగుప్ప గ్రామం వెళ్ళి విచారణ చేశారు. జరిగిన సంఘటనపై విద్యార్థి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుడు రాజు వివరణ తీసుకున్నారు. నివేదికను ఎంఈవోకు పంపనున్నట్లు వారు తెలిపారు.

## పాముకాటుకు గురైన మహిళ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని కోయనర్సాపురం గ్రామానికి చెందిన తునికి వెంకమ్మ అనే మహిళ శుక్రవారం ఉదయం పొలం పనులు చేస్తుండగా పాముకాటుకు గురైంది. దీంతో పొలంలో పనిచేస్తున్న మిగతా వారికి విషయాన్ని తెలపగా ఆమెను 108 ద్వారా భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

## ఎవరైనా చంపారా... చనిపోయిందా

*క్రైం ఖమ్మం,జూన్ 28, ప్రభాతవార్త:*

నెలరోజుల క్రితం అదృశ్య ఓ మహిళ మృతదేహం లభ్యమైన సంఘటన ఇది ఎవరైనా చంపారా చనిపోయిందా అనే కోణంలో అనుమానస్పదంగా అనుమానాలకు తావిస్తోంది. ఖానాపురంహావేలి పోలీస్ స్టేషన్ పరిధిలోని టేకులపల్లి రెండు పడకల ఇండ్ల సముదాయంలో నివశిస్తున్న రాజేశ్వరి మతిస్థిమితం కోల్పోయి ఉంది. గత నెలరోజుల నుండి కనిపించకుండా పోయిందని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. దీనిపై ఖమ్మం నగర పరిధిలోని వెలుగుమట్ల పార్కు వద్ద గుర్తు తెలియని మహిళ ఆస్తిపంజరాన్ని చూసిన ఆ ప్రాంత వాసులు పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహన్ని చూసిన కుటుంబ సభ్యులు శరీరంపై దుస్తుల ఆదారంగా రాజేశ్వరి నిర్ధారించారు. అనుమానస్పద కేసుగా నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# విద్యార్థిని అభినందించిన హెచ్ఎం సిబ్బంది



*కారేపల్లి, జూన్ 28,, ప్రభాతవార్త :*

సింగరేణి మండలం పోలంపల్లి ప్రాథమిక పాఠశాల లో ఐదవ తరగతి ప్రవేశంకై బెస్ట్ అవైలబుల్ స్కూల్ సెలక్షన్ లో బేబీ మూన్ ఖమ్మం స్కూల్ లో సెలెక్ట్ అయిన జబ్బ వినిలా ను శుక్రవారం ప్రధానోపాధాయులు అజ్మీర వీరు నాయక్, సహ ఉపాధ్యాయులు కామల్ల సుందర్ తోటి విద్యార్థులు అభినందనలు తెలిపినారు. ఐదో తరగతిలో 2 బై 2. ఒక విద్యార్థికి ఇటీవల గురుకులంలో సీటు వచ్చినట్లు తెలిపారు అదేవిధంగా. మరో విద్యార్థి వినిలా కు బెస్ట్ అవైలబుల్ స్కూల్ బేబీ మూన్ ఖమ్మం సెలెక్ట్ అయినది. గత 5 సంవత్సరాలుగా ప్రాథమిక పాఠశాల పోలంపల్లిలో ఐదవ తరగతిలో ప్రవేశం కై ప్రతి విద్యార్థికి వివిధ గురుకులలో సీటు సంపాదించడం ఆనవాయితీగా వస్తుందన్నారు నేడు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని అన్నారు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమై విద్యను బోధించడం జరుగుతుందన్నారు ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు నేడు అనేక రంగాల్లో రాణిస్తున్నట్లు తెలిపారు.

## కారేపల్లి పంచాయతీలో ఫ్రైడే డ్రై డే

### సీజనల్ వ్యాధులు ప్రబలకుండా విస్తృతమైన చర్యలు

*కారేపల్లి, జూన్ 28,, ప్రభాతవార్త :*





గ్రామపంచాయతీలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా విస్తృతమైన చర్యలు చేపట్టామని కారేపల్లి పంచాయతీ కార్యదర్శి యాక లక్ష్మి అన్నారు మండల కేంద్రమైన కారేపల్లి లో ఫ్రైడే డ్రై డే సందర్భంగా అంతర్ రహదారులలో డ్రైనేజీలను పరిశుభ్రం చేయడంతో పాటు దోమల నివారణకు బ్లీచింగ్ పౌడర్ చల్లించడం జరిగిందన్నారు. ప్రతి ఇంటిలో తప్పనిసరిగా ఇంకుడు గుంట ఉండాలని సూచిస్తూ వ్యర్థ పదార్థాలను మురికి కాలవలో వేయవద్దని అన్నారు ప్రతి రోజు పంచాయతీ ట్రాక్టర్ వీధుల్లోకి వస్తుందని అందులోనే చెత్తాచెదారం వెయ్యాలన్నారు. వివిధ ఖాళీ స్థలాలు, గుంటల్లో నిల్చిన నీటిలో ఆయిల్ బాల్స్ వేసి దోమల నివారణ చర్యలు తీసుకుంటామన్నారు. పంక్చర్ షాపుల్లో టైర్లల్లో ఉన్న నీటిని పారబోయించారు. ఇళ్లల్లో నీరు నిల్వ ఉండకుండా దోమలు పెరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ దృష్టికి దుమ్ముగూడెం సమస్యలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

మండలంలోని నెలకొని ఉన్న పలు సమస్యలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లాకలెక్టర్ జితేష్ వీ.పాటిల్ దృష్టికి తీసుకుని వెళ్ళారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదెం వీరయ్య ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరమాచినేని వినీల్ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం జిల్లా కలెక్టర్ను కలిశారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం మండలంలోని పలు రెవెన్యూ సమస్యలు ఉన్నాయని, మండలంలోని త్రిఫేజ్ విద్యుత్ సౌకర్యం కొరకు 270 అప్లికేషన్లతో పాటు డీడీలు కట్టి విద్యుత్ శాఖకు సమర్పించారని, ఇప్పటి వరకు వారికి విద్యుత్ మీటర్లు కానీ, కనెక్షన్లు కానీ ఇవ్వలేదని, వ్యవసాయ పనులు ప్రారంభం అవుతున్న దృష్ట్యా త్రిఫేజ్ విద్యుత్ సమస్యలను పరిష్కరించి రైతులను ఆదుకోవాలని కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు. అలాగే దుమ్ముగూడెం మండల కేంద్రంగా వ్యవసాయ మార్కెట్ కమిటీని నియమించాలని దుమ్ముగూడెం మండలంలో అత్యధిక శాతం వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని, అలాగే తాలిపేరు ఎడమ ప్రధాన కాలువ ఎల్డీ4, ఆర్డీ 26ల వద్ద పూడిక తీత పనులు నిర్వహించి షరీఫ్ సీజన్లో తాలిపేరు ప్రాజెక్టు ద్వారా చివరి ఆయకట్టు భూములకు సాగునీరు అందించేలా కృషి చేయాలని కలెక్టర్ను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సీరపు అప్పలరెడ్డి, నత్రజస్వామి, కనుబుద్ధి దేవా, పూజారి సూర్యచంద్ర రావు, డింగి సందీప్రెడ్డి, గోడపట్ల శివాజీ, గుమ్మడి పాల్గొన్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

# కారేపల్లి రైలు సమస్యలను పరిష్కరించాలని వినతి



*కారేపలి, జూన్ 28, ప్రభాతవార్త :*

కారేపల్లి రైల్వే జంక్షన్ లో సమస్యలను పరిష్కారించాలని కోరుతూ కారేపల్లి రైల్వే జంక్షన్ అభివృద్ధి కమిటీ సభ్యుడు, బిజెపి సీనియర్ నాయకుడు తురకు నారాయణ శుక్రవారం హైదరాబాదులోని దక్షిణ మధ్య రైల్వే డిఆర్ఎం కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. రైల్వే స్టేషన్ విషయంలో గతంలో ప్రయాణించిన రైళ్లన్నీ పునరుద్ధరించాలని ,ప్రత్యేకంగా ఈ మార్గం ద్వారా నడుస్తున్న అన్ని రైళ్లను కారేపల్లి స్టేషన్లో నిలుపుదల చేయాలని, బుకింగ్ కార్యాలయం ప్రారంభించాలని, భద్రాచలం నుంచి తిరుపతి వరకు రెండు పుణ్యక్షేత్రాలను కలిపే విధంగా ఒక రైలును ఏర్పాటు చేయాలని ఈ వినతిపత్రంలో కోరినట్లు నారాయణ పేర్కొన్నారు. గతంలో సైతం దక్షిణ మధ్య రైల్వే శాఖకు పోస్టు ద్వారా పంపిన దరఖాస్తులను సైతం రైల్వే డిఆర్ఎం శ్రీనివాస్ జి కు అందజేసి సమస్యలను వివరించినట్లు పేర్కొన్నారు.

## నేడు సొసైటీ కార్యాలయంలో రైతుల సూచనలు స్వీకరణ

### రైతు భరోసా పై సమీక్ష సమావేశం

*కారేపలి, జూన్ 28, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా ( పంట పెట్టుబడి సహాయ పథకం ) పకడ్బందీగా అమలుకు రైతుల సలహాలు సూచనలు శనివారం తీసుకోవాలని నిర్ణయించిందని కారేపల్లి సొసైటీ అధ్యక్షులు దుగ్గినేని శ్రీనివాసరావు, కార్యదర్శి బొల్లు హనుమంతరావు తెలిపారు శుక్రవారం సొసైటీ కార్యాలయం లో పాలకవర్గం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల అభిప్రాయం మేరకు రైతు భరోసా అమలు చేయాలని నించిందన్నారు ఈ విషయమై ప్రత్యేక సమీక్ష సమావేశం రైతుల సలహా, సూచనల కోసం శనివారం కారేపల్లి సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందని, పథకం దుర్వినియోగం అయిందని ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వం రైతు భరోసా ( పెట్టు బడి సహాయ పథకం) అమలకు రైతు సూచనలు కోరుతుందన్నారు. ఈ ప్రత్యేక సమావేశానికి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయలక్ష్మి హాజరుకానున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశం కు రైతు సోదరులు హాజరై రైతు భరోసా (రైతుబంధు) అమలకు తీసుకోవలసిన చర్యలపై సూచనలు ఇవ్వాలని వారు కోరారు. ఈ సమావేశంలో సొసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్, డైరెక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోతు హీరా లాల్, మర్సకట్ల రోశయ్య, దేగల ఉపేందర్, కొత్తూరు రామారావు, మధ్యాహ్నపు శ్రీనివాస్, ఇల్లంగి పాప తదితరులు పాల్గొన్నారు.

## గరిడేపల్లిలో బొడ్రాయి ప్రతిష్ట

*కామేపల్లి, జూన్ 28 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమంలో శుక్రవారం టిపిసిసి జనరల్ సెక్రటరీ రాంరెడ్డి గోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన బొడ్రాయికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతమైన మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు, రైతులు, రాజకీయ పక్షాల నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, గిరిజనులు పాల్గొన్నారు.

## మాకు సీసీ రోడ్డు నిర్మించండి బాబోయ్..



*కల్లూరు, జూన్ 28, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని నారాయణపురం గ్రామ పంచాయితీ పరిధిలోని కొత్త నారాయణపురం సమీపంలో గల వెంచర్‌లో గత 15 సంవత్సరాల నుండి నివాసం ఉంటున్న వారికి డ్రైనేజీ లేక, పరిసర ప్రాంతమంతా వ్యవసాయ భూములు కావడంతో ఈ వర్షాకాలం అవడం వలన ఇక్కడ ఉన్న కుటుంబాలకు సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందు వలన సీసీ రోడ్డు నిర్మించాలని, గతంలో గ్రామ పంచాయితీ సర్పంచ్‌లకు తెలిపినా, నేటి వరకు ఎటువంటి కార్యచరణ పనులు



జరగలేదని, ఈ గ్రామ పంచాయితీకి స్పెషలాఫీసర్‌గా ఎంపిడిఓ ఉన్నారు కనుక మాకు సీసీ రోడ్డు మంజూరు చేయాలని ఆ గ్రామ ప్రజలు మీడియాకు తెలిపారు. ఈ విషయమై గ్రామపంచాయితీ సెక్రటరీను వివరణ కోరగా నేటి వరకు మా దృష్టికి రాలేదని, ఈ సిసి రోడ్డుపై మా సంబంధిత అధికారులకు తెలియజేసి మంజూరు చేస్తామని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్, మురికి నీరు నిల్వకుండా చర్యలు తీసుకుంటామని, ఎక్కువగా నీరు ఉన్న చోట్ల ఆయిల్ బాల్స్ వేస్తామని ప్రతినిధులకు తెలిపారు.

## తప్పిపోయిన బాలుడిని కుటుంబ సభ్యులకు అప్పగింత



*కల్లూరు, జూన్ 28, ప్రభాతవార్త*

ఖమ్మం రూరల్ పాండురంగాపురం గ్రామానికి చెందిన బూరుగు అభిషేక్ గత రెండు రోజుల క్రితం కల్లూరు మండలం చెన్నూరు గ్రామం



బాలుడు అమ్మమ్మ ఇంటి వద్ద నుంచి తప్పిపోయాడు. ఖమ్మంలో కొత్త బస్టాండ్‌లో ఏకాంతంగా కూర్చున్న బాలుడిని కల్లూరుకు చెందిన ఇస్నేపల్లి సురేష్ కల్లూరుకి తీసుకువచ్చాడు. బాలుడిని కల్లూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చి వైద్యం చేయించగా బాలుడికి షుగర్ అధికంగా ఉండటంతో వైద్యులు నవ్యకాంత్ మందులను అందజేశారు. అనంతరం వైద్యులు సోషల్ మీడియాలో తెలపగా చెన్నూరులోని వారి అమ్మమ్మ వెంటనే ప్రభుత్వాసుపత్రిలో ఉన్న మనుమడిని పరామర్శించి, కల్లూరు ఎస్సై షాకీర్, ఐసిడిఎస్ సిడిపిఓ మెహరున్నీసాబేగం, బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ హరిప్రసాద్‌లు ప్రభుత్వాసుపత్రికి వచ్చి, కౌన్సిలింగ్ నిర్వహించి బంధువులకు అప్పగించారు.

## జక్కంపూడిని పరామర్శించిన మంత్రి తుమ్మల



*తల్లాడ, జూన్ 28, ప్రభాతవార్త*

అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తిని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరామర్శించారు. తనకు ఎంతో ఆప్తుడిగా ఉన్న జక్కంపూడిని పరామర్శించడం ఇది మూడో సారి. ఈ సందర్భంగా యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. జక్కంపూడి కూడా ఆయనతో ఆప్యాయంగా మాట్లాడగా మంత్రి వచ్చిన విషయం తెలుసుకున్న గ్రామస్థులు వందల సంఖ్యలో తరలివచ్చారు. మంత్రి వెంట నాయకులు



గుత్తా వెంకటేశ్వరరావు, దుండేటి వీరారెడ్డి, దగ్గుల రఘుప తిరెడ్డి, కొమ్మినేని ప్రభాకరరావు, అనుమోలు బుద్ధిసాగర్, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, పైడిపల్లి రవి, వేమిశెట్టి నాగన్న, సరికొండ అప్పలరాజు, సామినేని రామప్పారావు, సంక్రాంతి భాస్కరరావు, దీవెల బాబు, రాయల రాము ఉన్నారు.

## మంత్రిని కలిసిన ఎంపిడిఓ

*తల్లాడ, జూన్ 28, ప్రభాతవార్త*



రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి, ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి బుకే ఇచ్చి తల్లాడ మండలం రామానుజవరం గ్రామపంచాయితీ ఉత్తమ పంచాయితీగా ఎంపికైందని మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా తల్లాడ రింగ్ రోడ్డు డివైడర్‌పై అందంగా తీర్చిదిద్దడంతో పాటు ఆకర్షించే మొక్కలతో పాటు నాణ్యతా ప్రమాణాలు పాటించే విధంగా చొరవ చూపాలని కోరారు. తల్లాడ రింగ్ రోడ్డులో సత్తుపల్లి, ఖమ్మం వెళ్ళే ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న రోడ్డు, డివైడర్ కలిసిపోయాయని దీంతో ద్విచక్ర వాహనాలు డివైడర్‌పై నడుపుతున్నారని తుమ్మల దృష్టికి తీసుకువెళ్ళగా తల్లాడలో మేధావులు ఉన్నారని చలోక్తి విసిరారు.

**రాయల రాము ఇంటికి వెళ్ళిన తుమ్మల....**

కాంగ్రెస్ నాయకులు రాయల రాము ఇంటికి రాష్ట్ర వ్యవసాయ శాఖా



మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెళ్ళారు. ఈ సందర్భంగా ఆయన తండ్రి నరసింహారావుతో కొద్ది సేపు ముచ్చటించారు.అనంతరం తేనేటి విందు స్వీకరించారు. తుమ్మల వెంట దుండేటి వీరారెడ్డి, తుమ్మలపల్లి రమేష్, మొక్కా బసవయ్య, రావుల గోపిగౌడ్ తదితరులున్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## సత్యనారాయణను పరామర్శించిన మంత్రి తుమ్మల



*వేంసూరు, జూన్ 28, ప్రభాతవార్త:*

వేంసూరు మండల పరిధిలోని లచ్చన్నగూడెం గ్రామ మాజీ సర్పంచ్ రాయల సత్యనారాయణను వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం పరామర్శించారు. రాయల సత్యనారాయణ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండటంతో విషయం తెలుసుకున్న మంత్రి తుమ్మల రాయల స్వగృహానికి వచ్చి ఆయన ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్లగుండ్ల నర్సింహారావు, వెల్ది జగన్మోహన్‌రావు, జైలర్ తదితరులున్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

**- డ్రైనేజీలకు శంకుస్థాపన చేసిన ఎంపిటిసి ప్రభాకరరావు**



*తల్లాడ, జూన్ 28, ప్రభాతవార్త*

సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సహకారంతో ఎంపిటిసి పరిధిలోని గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎంపిటిసి కొమ్మినేని ప్రభాకరరావు పేర్కొన్నారు. శుక్రవారం తల్లాడ మండలంలోని అంజనాపురం గ్రామంలో రూ. 10 లక్షల ఎమ్మెల్యే నిధులతో మంజూరైన డ్రైనేజీలకు ఆయన శంకుస్థాపన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. వర్షాకాలంలో మురికి నీరు రోడ్లపైకి చేరుతుంటే వ్యాధులు సోకే ప్రమాదం ఉన్నందున డ్రైనేజీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజనాపురం గ్రామ మాజీ సర్పంచ్ కొమ్మినేని విద్యాసాగర్, నాయకులు పులి కృష్ణయ్య, కార్యదర్శి శ్రీను, కొమ్మినేని చంద్రశేఖర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్‌గా రాజశేఖర్ బాధ్యతల స్వీకరణ

*నాగార్జునసాగర్, జూన్ 28, ప్రభాతవార్త:*

నందికొండ మున్సిపాలిటీ, స్థానిక హిల్ కాలనీలోని మహాత్మాజ్యోతి బాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాల నూతన ప్రిన్సిపాల్‌గా రాజశేఖర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇదే పాఠశాలలో ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహించిర రజినీకాంత్ హైదరాబాద్‌కు బదిలీపై వెళ్లారు. అతని స్థానంలో మెదక్ జిల్లా తునికిలో పీజీటీగా పని చేసిన రాజశేఖర్ ఇక్కడకు బదిలీపై వచ్చారు.

# విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి

## -జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు



*నేలకొండపల్లి, జూన్ 28 ప్రభాతవార్త:*

విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు వెల్లడించారు. విద్యార్థుల భవిష్యత్ కోసం ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన చెప్పారు. శుక్రవారం చెరువుమాధారం గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. పాఠశాలలోని



ఉపాధ్యాయుల హాజరు రిజిష్టర్‌ను ఆయన తనిఖీ చేసారు. ఆతర్వాత పాఠశాలలోని డిజిటల్ క్లాస్ రూమ్‌ను ఆయన పరిశీలించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఆయన హెడ్మాస్టర్, ఇతర ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల సమస్యలనుసాధ్యమైనంత వరకు పరిష్కరిస్తానని ఆయన చెప్పారు. విద్యార్థుల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలోని మధ్యాహ్నం భోజనశాలను ఆయన పరిశీలించారు. మంచి నాణ్యమైన బియ్యంను విద్యార్థుల మధ్యాహ్నం భోజనానికి అందించాలని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజును పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మందడపు శ్రీనివాసరావు ఇతర ఉపాధ్యాయులతో కల్సి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి ఎంపిడివో యం.యర్రయ్య, ఎంఇవో బి.రాములు, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, పైనంపల్లి పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు మరికంటి రేణుబాబు, మండల బిఆర్ఎస్ నాయకులు మస్తాన్, కుక్కల సామేలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి కోసం ఖాళీ బిందెలతో మహిళల ధర్నా, రాస్తారోకో ఆందోళన

## -నిలిచి పోయిన వాహనాల రాకపోకలు

*నేలకొండపల్లి, జూన్ 28 ప్రభాతవార్త:*




పైనంపల్లి గ్రామం లోని ఎస్సీ కాలనీకి గత కొద్ది రోజులుగా త్రాగునీరు సరఫరా చేయడంలో అధికారులు వైఫల్యం చెందారని ఆరోపిస్తూ శుక్రవారం మహిళలు ఖాళీ బిందెలను చేతబట్టి



గ్రామంలోని జాతీయ రహదారి పై బైటాయించి ధర్నా, రాస్తారోకో ఆంధోళన చేసారు. దీంతో ఖమ్మం-కోదాడ జాతీయ రహదారి పై వాహనాల రాకపోకలు భారీగా నిలిచిపోయాయి. మండల అధికారుల వైఖరిని నిరసిస్తూ వారు గట్టిగా నినాధాలు చేసారు. గత కొద్ది నెలలుగా త్రాగునీరు సక్రమంగా సరఫరా చేయకపోవడం వలన తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన చెందారు. మిషన్ భగీరద ద్వారా సరఫరా చేస్తున్న త్రాగునీరు ఏమాత్రం సరపోవడం లేదని వారు చెప్పారు. ప్రస్తుతం మిషన్ భగీరద పైపులు కూడా పగిలి పోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నామని వారు చెప్పారు. వెంటనే అధికారులు స్పందించి గ్రామంలో నెలకొన్న త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేసారు. ఈ ధర్నా, రాస్తారోకో ఆంధోళన విషయం తెలుసుకున్న వెంటనే నేలకొండపల్లి ఎస్సై తోట నాగరాజు సంఘటనా స్థలంకు చేరుకుని నిరసన ఆంధోళన చేస్తున్న మహిళలు, గ్రామస్తులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో ఆంధోళనను విరమించారు.

# కృష్ణను పరామర్శించిన నాయకులు

*కామేపల్లి, జూన్ 28, ప్రభాతవార్త :*



కామేపల్లి మండలం బండిపాడు గ్రామంలో గుగులోతు కృష్ణ తండ్రి గుగులోతు శంకర్ అనారోగ్యంతో ఇటీవల మరణించారు. శుక్రవారం జరిగిన వారి దశదిన కార్యక్రమంలో లో మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి అతని సేవలను కొని యాడారు. శంకర్ మృతి తీరని లోటని వారి ఆత్మకు శాంతి చేకూరాలని శంకర్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో శీలం పుల్లయ్య, బానోత్ నరసింహా నాయక్, గుగులోతు లచ్చిరాం, గుగులోతు నాగేశ్వరరావు, గుగులోతు మంగ్య, కురుసం రవి, గుగులోతు రవి, గుగులోతు శ్రీనివాసరావు, జాటోతు రామ, ముత్యబోయిన సత్యనారాయణ, గుగులోతు కిషన్, గుగులోతు బాసు, గూగుల్ పంతులు, జాటోద్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలకు ఇచ్చిన మాటను సీఎం నిలబెట్టుకోవాలి



*కొత్తగూడెం, జూన్ 28 - ప్రభాతవార్త:*

సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని, పీసీసీ పదవి వచ్చే విధంగా కృషి చేయాలని మాదిగ జేఏసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు అన్నారు. ఎంపీ పదవులకు దూరం అయిన మాదిగలను నామినేటెడ్ పదవులు 12 శాతం రిజర్వేషన్, జనాభా దామాషా ప్రకారం కల్పించాలని కోరారు. డాక్టర్ పిడమర్తి రవికి క్యాబినేట్ హోదాతో కూడిన నామినేటెడ్ పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీరియా భీమ్‌రాజ్, సతీష్‌కుమార్, మనోహర్, రవి కుమార్, తిరుపతి, వెంకన్న, శ్రీను పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

# సేవా కార్యక్రమాల్లో పీవీకే కార్మికులు, అధికారులు ముందంజ

## - నెలవారి వేతనాల నుంచి రూ.50 వసూలు



*రుద్రంపూర్, జూన్ 28 - ప్రభాతవార్త:*

తాము సంపాదించే సంపాదనలో సగం కాకపోయినా ఎంతోకొంత తమకు తోచిన విధంగా ప్రతీ నెలా జమ చేసుకుంటూ అందరూ కలిసి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆషామాషీ అయిన విషయం కాదు. ఎందుకంటే ఆ గనిలో పనిచేస్తున్న వారంతా ఒకే మాటపై ఉండటం, ఒకరు చెప్పినట్లుగా అందరూ చేయడం అంటే అందరిలో సేవ చేయాలనే గుణం ఉండబట్టే ఈ కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతోంది... సింగరేణి కొత్తగూడెం ఏరియా పీవీకే మైన్ కార్మికులు, అధికారులు అందరూ కలిసి ప్రతీ నెలా తమ వేతనం నుంచి 50 రూపాయలు వసూలు చేసి పేదవారికి సాయం చేసేందుకు ఖర్చు చేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం పెనగడప రాంపురంలో ఉన్న స్కూల్‌లో పేద విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు, టేబుల్ పంపిణీ చేశారు. రుద్రంపూర్‌లో లిక్‌నగర్ నివాసం ఉంటున్న వీరన్నారాయణకు బ్యాటరీతో నడిచే బండి రూ.6 వేలు ఖరీదు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేనేజర్ పాలడుగు శ్రీనివాస్, హుమాయున్, రాజయ్య, శ్రీనివాస్, నాగేశ్వరరావు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# అదనపు కట్నం వేదింపుల కేసులో వ్యక్తికి జైలుశిక్ష

*కొత్తగూడెం లీగల్, జూన్ 28 - ప్రభాతవార్త:*

అదనపు కట్నం వేదింపుల కేసులో వ్యక్తికి జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం మూడవ అదనపు జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వి.శివనాయక్ శుక్రవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలిలా ఉన్నాయి.. పాల్వంచకు చెందిన చైతన్యతో రుద్రంపూర్‌కు చెందిన కాలం సుధాకర్‌రావుతో వివాహం జరిగింది. వివాహం సమయంలో లక్షన్నర నగదు, అరతులం బంగారం, ఒక టూవీలర్, ఆడబిడ్డ కట్నం రూ.25 వేలు, కుటుంబానికి సరిపడా వస్తువులు ఇచ్చారు. ఒక నెల వరకు బాగానే ఉన్నా తర్వాత వేదించడం మొదలు పెట్టాడని, తన అత్త, ఆడపడుచు ప్రోత్సాహంతో తన భర్త తనను వేదిస్తున్నాడని బాధితురాలు ఫిర్యాదు చేశారు. తన తండ్రి 2011లో ఎస్సీ కంపెనీ నుంచి రిటైర్డ్ కాగా రూ.5 లక్షలు అదనపు కట్నం తెమ్మని డిమాండ్ చేశాడు. తనను, తన పిల్లలను చంపుతానని బెదిరించేవాడని అప్పటి పాల్వంచ టౌన్ ఎస్సై సత్యనారాయణరెడ్డికి బాధితురాలు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని చార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో ఆరుగురి సాక్షులను విచారించిన తర్వాత నేరం రుజువు కావడంతో సుధాకర్‌రావుకు ఆరు నెలల జైలు శిక్షతో పాటు రూ.5 వేలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

# కలెక్టర్‌ను కలిసిన పొదెం వీరయ్య

*కొత్తగూడెం, జూన్ 28 - ప్రభాతవార్త:*



ఏఐసీసీ మెంబర్, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పొదెం వీరయ్య శుక్రవారం జిల్లా నూతన కలెక్టర్ జితేష్ వి పాటిల్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. సుమారు గంటపాటు జిల్లా అభివృద్ధి పనులపై సమీక్షించారు. వర్షాకాలం నేపద్యంలో వరదలు పొంచి ఉన్నాయని, ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టేందుకు చరనయలు తీసుకోవాలని, అదే విధంగా భద్రాచలం నూతన కరకట్ట పనులు సకాలంలో పూర్తి చేపించాలని కలెక్టర్‌ను కోరారు. సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్న నేపద్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆస్పత్రిలో మందుల కొరత లేకుండా చూసి వైద్యులను కూడా అందుబాటులో ఉండే విధంగా రోగులకు సేవలు అందించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీ పాలనలో పెరుగుతున్న ఆర్థిక అంతరాలు




### మతోన్మాదులను హెచ్చరించిన ఎన్నికల ఫలితాలు

### విస్తృతి,బలోపేతమే లక్ష్యంగా కార్యచరణ

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో జాతీయ కార్యదర్శినారాయణ

**కార్పొరేషన్,జూన్ 28, ప్రభాతవార్త:**
బీజేపీ పాలనలో దేశంలో ఆర్థిక అంతరాలు పెరిగిపోతున్నాయని అతి కొద్ది మంది చేతుల్లో దేశ సంపద పోగుబడుతుందని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ ఆరోపించారు. భవిష్యత్తులో భారత ఆర్థిక వ్యవస్థ కొందరి గెప్పెట్లో చేరడం ద్వారా ఆర్థికంగా దేశం ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సమావేశం శుక్రవారం ఖమ్మం గిరిప్రసాద్ భవన్‌లో పోటు ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నారాయణ మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులు,మోడీ అనుకూల సంస్థలు కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని కూలగోడుతుంటే మరో పక్క పేదలు మరింత పేదలు అవుతున్నారని ఆయన ఆరోపించారు. ప్రపంచంలో పేదరికం గణనీయంగా పెరుగుతున్న దేశాల్లో భారతదేశం కూడా ఒకటన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బిజేపి గెలిచినప్పటికి దాని పరిస్థితి చావు తప్పి కన్ను లోట్టబోయినట్లయిందని ఆయన తెలిపారు. ఈ ఎన్నికలు మతోన్మాద శక్తులకు ఒక హెచ్చరిక లాంటివని నారాయణ తెలిపారు. బలమైే ప్రతిపక్షం లోక్‌సభలో ఉండడాన్ని సిపిఐ స్వాగతిస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ప్రధాన సమస్యల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించాలి వారు సూచించారు. రైతుబంధు,రుణమాఫీతో పాటు ఇతర ప్రజాసమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. బొగ్గు బ్లాకుల వేలాన్ని అడ్డుకునేందుకు జరుగుతున్న పోరాటాల్లో కాంగ్రెస్ పార్టీ ముందు వరుసలో నిలవాలన్నారు. కేంద్రాన్ని నిలువరించేందుకు ఇది సరైన మార్గమని ఆయన అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను బొగ్గు బావుల ప్రైవేటికరణను అడ్డుకుంటామని బొగ్గు బ్లాకుల వేలం పాటలను తక్షణం నిలుపుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ విస్తరణ బలోపేతం పై దృష్టి సారించనున్నామని నారాయణ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ క్యాడర్‌ను సంసిద్ధం చేస్తున్నామని ఆయన తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టగా ఈసమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి అజీజ్‌పాషా, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## రేపే స్తంభాద్రి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

**ఖమ్మం ప్రభాతవార్త:**
నగరంలో డాక్టర్లే మేనేజ్‌మెంటుగా నడుపుచున్న స్తంబాద్రి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆదివారం ప్రారంభం కానుంది. ఈ హాస్పిటల్‌లో న్యూరో, ట్రామాకేర్, ఆర్థోపెడిక్, హార్ట్, యూరాలజి క్రిటికల్ కేర్ విభాగాల్లో అత్యాధునిక వైద్య సదుపాయాలతో ఈనెల 30న ఉదయం.10.10నిమిషాలకు ప్రారంబోత్సవం నిర్వహిస్తున్నట్లు మేనేజ్‌మెంట్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం లోక్‌సభ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, తాతామధు, ప్రత్యేక ఆహ్వానం పలికినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రతినిధులుగా డిఎంహెచ్‌వో డా.బి.మాలతి, ఐఎంఏ ప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఈ హాస్పిటల్‌లో డా.గట్టినేని సురేష్ న్యూరో సైన్స్ సర్జన్, డా.మేదరమెట్ట అనిల్‌కుమార్ ఆర్థోఫెడిక్, జాయింట్ రిప్లేస్‌మెంట్ వైద్యులు, డా.రాఘవేంద్రగుమ్మడి యూరాలజీ, అండ్రాలజీ వైద్య నిపుణులు, డా.కృష్ణసుమంత్ దోగిపర్తి జనరల్ మెడిసిన్, డా.హర్షతేజ పేర్ల కార్డియాక్ సైన్స్ నిపుణులు(గుండె సంబంధ వ్యాదు లు), డా.యష్మిత దోగిపర్తి న్యూట్రిషన్ స్పెషలిస్ట్ ఈ ప్రముఖ వైద్యులు స్తంబాద్రి హాస్పిటల్‌లో వైద్య సేవలు అందించనున్నట్లు హాస్పిటల్ మేనేజ్‌మెంట్ ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకుఈహాస్పిటల్‌లో ఈ వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి.



## 33కేవీ స్విచ్ స్టేషన్ ప్రారంభోత్సవం

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 28 :**
సింగరేణి సంస్థ మణుగూరు బంగ్లాస్ ఏరియాలో నూతనంగా నిర్మించిన 33కేవీ స్విచ్ స్టేషన్‌ను ఏరియా జీఎం దుర్గం రామచందర్ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో రూ.30లక్షలతో స్విచ్ స్టేషన్ నిర్మించడం జరిగిందన్నారు. విద్యుత్ అంతరాయాన్ని తగ్గించడం కోసమే ప్రత్యేకంగా స్విచ్ స్టేషన్ ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. మణుగూరు ఏరియాలోని 2500 క్వార్టర్లతో పాటు ఏరియా ఆస్పత్రి, కమ్యూనిటీహాలుకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు డి.వెంకటేశ్వర్లు, నర్సి రెడ్డి, వీరభద్రరావు, ఎస్.రమేష్, మధునాయక్, అనురాధ, బాబు, వీరభద్రుడు, రాజేశ్వరరావు, శేషగిరిరావు, మధుసూదన్, శోభన్‌బాబు, ఏరియా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వి.కృష్ణంరాజు, మేకల ఈశ్వరరావు, సీఎంవోఏఐ అధ్యక్షులు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే కేసులు నమోదు



### - పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**క్రైం ఖమ్మం, జూన్ 28, ప్రభాతవార్త:**
ఉద్దేశపూర్వకంగా నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే ఐపిసి సెక్షన్ 420 కింద కేసులు నమోదు చేస్తామని పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ తెలిపారు. శుక్రవారం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను పోలీస్ కమిషనర్ సందర్శించారు. నగరంలో నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతూ పట్టుబడిన 45 మంది ద్విచక్ర వాహనదారులతో పోలీస్ కమీషనర్ మాట్లాడి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇటీవల కాలంలో చైన్ స్నాచింగ్, దొంగతనాలు చేసే నిందితులు పోలీసుల నుండి సిసి కెమెరాల నుండి తప్పించుకునేందుకు ద్విచక్ర వాహనాల నెంబర్ ప్లేట్‌లను తొలగిస్తున్నారని అన్నారు. అదే విధంగా చోరి చేసిన వాహనాలతోనే ఎక్కువ నేరాలు చేస్తున్నారని పేర్కొన్నారు. దొంగలించిన వాహనాలు నకిలీ పత్రాలు సృష్టించి తక్కువ ధరలకు విక్రయిస్తారని దీనిని దృష్టిలో పెట్టుకొని ఎవరైనా వ్యక్తులు వాహనాలు కొనుగోలు అమ్మకాలు చేసినట్లయితే ఖచ్చితంగా రిజిస్ట్రేషన్ మార్పు చేసుకోవాలని లేదంటే ఎద్దైనా నేరాల్లో మీ వాహనాలు ఉన్నట్లు గుర్తిస్తే సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించి జరిమానాలు తప్పించుకునేందుకు నెంబర్ ప్లేట్‌ను వంచినా, ముగుసు వేసినా, పూర్తిగా లేకుండా చేసిన ప్రస్తుత నెంబర్ లేకుండా పట్టుబడిన వాహన పత్రాలు చాయిస్ నెంబర్లు తనిఖీ చేయాలని అలాగే చోరికి గురైన వాహనాలు ఏమైనా ఉన్నాయో లేదో పరిశీలించాలని సూచించారు. నెంబర్‌ప్లేట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిలో యువతే ఎక్కువని, ఈ విషయంలో తల్లిదండ్రులు తమ పిల్లలను అప్రమత్తం చేయాలని కోరారు. ఇకపై నెంబర్ ప్లేట్ తారుమారు చేసినా, నెంబర్ ప్లేట్ లేని వాహనాలను ఎక్కడపడితే అక్కడ సీజ్ చేయాలని ఈ మేరకు స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించాలని, నెంబర్ ప్లేట్లను బిగించిన తర్వాతే వాహనాలను ఇవ్వాలని ఆదేశించారు. అదే విధంగా మైనర్‌డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్‌పై మరింత దృష్టి పెట్టాలని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చినా ఎంవీ యాక్ట్ కింద కేసులను నమోదు చేస్తామని, ఈ సెక్షన్ల కింద నేరం రుజువైతే జైలు శిక్ష లేదా జరిమానా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు, సిఐ మోహన్‌బాబు, ఎస్సై రవి, సాగర్‌లు పాల్గొన్నారు.

## ఐటీలో సీటు సాధించిన విద్యార్థులకు ఐటిడిఏ పీవో అభినందన

### -లాప్‌టాప్‌లు బహూకరణ

**భద్రాచలం, ప్రభాతవార్త :**



ప్రతి విద్యార్థి ఏకాగ్రత కోల్పోకుండా తోటి స్నేహితులను మంచివారితో స్నేహం చేసుకుని చదువు పట్ల మక్కువ చూపించి తాను అనుకున్నది సాధించేతవరకు ప్రయత్నం చేస్తూనే ఉండి భవిష్యత్తులో పై చదువులు చదివి జీవితాన్ని సార్థకత చేసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ అన్నారు. శుక్రవారం తన ఛాంబర్‌లో ఇల్లందు మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన ధారావత్ రవికుమార్, ఖమ్మం జిల్లాలోని పాలేరులోని జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరవ తరగతి నుంచి 10 వతరగతి వరకు చదవి, 10వ తరగతిలో 10/10 గ్రేడ్ సాధించి, ఐఐటీ బాసరలో సీట్ సంపాదించి బీ.టెక్ చదివి అనంతరం, గేట్ ఎంట్రెన్స్ రాసి 32 మార్కులతో ఉత్తీర్ణత పొంది, 8300 ర్యాంకు రావడంతో ఐఐటి బొంబాయిలో సీటు రావడం జరిగిందని, ప్రస్తుతం ఆ విద్యార్థి ఎం.టెక్ చదవడానికి బొంబాయి వెళుతున్నందున, గిరిజన సంక్షేమ శాఖ తరుపున ల్యాప్‌టాప్‌ను అందించడం జరిగిందని అన్నారు. ఎంటెక్ కోర్సులో అత్యుత్తమ మార్కులతో పాసై మంచి పేరు తేవాలని, మంచి ర్యాంకు సాధించిన అతనికి సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ సమక్షంలో లాప్‌టాప్‌ను అందించి ఈ విద్యార్థిపై చదువులు చదవడానికి గిరిజన సంక్షేమశాఖ ద్వారా ఆర్థిక సహాయం అందించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. అత్యుత్తమ ర్యాంకు సాధించి బొంబాయి ఐటీలో సీటు రావడానికి కృషి చేసిన తల్లిదండ్రులకు, కళాశాల ప్రిన్సిపల్‌లకు, అధ్యాపకులకు, విద్యార్థిని అభినందించారు. తెలంగాణ గురుకుల డిగ్రీ కళాశాల (బాలికలు) కొత్తగూడెంలో మండల గొల్లగూడెం గ్రామానికి చెందిన పాయం ప్రవళిక (సీఏటీ -ఎంబీఏ), కోర్సులో 66.44 శాతం సాధించి కలకత్తాలో సీటు సంపాదించినందుకు ల్యాప్‌టాప్ బహుకరిస్తానని, గతంలో పనిచేసిన ఐటీడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ హామీ ఇచ్చినందున ఆ విద్యార్థినికి కొరియర్ ద్వారా లాప్‌టాప్ అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీటీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి మణెమ్మ, విద్యార్థిని తండ్రి గోపాల్, తదితరులు పాల్గొన్నారు.